# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | బుధవారం, | పేజీలు : 8
సంపుటి : 2 సంచిక : 212 | మే 29, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


### దేశ ప్రజలు బీజేపీని గద్దె దించాలని

## నిర్ణయించుకున్నారు

**: సీఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ: దేశ ప్రజలు బీజేపీని గద్దె దించాలని నిర్ణయించుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ మాటలు వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని మోడీకి పాకిస్తాన్ గుర్తు వస్తుందని సీఎం రేవంత్ మండిపడ్డారు. "పాకిస్తాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరూ వెళ్లరు. మోడీ ఇష్టం మేరకు వెళ్లి పాక్ ప్రధానిని కౌగిలించుకున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎస్సీ ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే బీజేపీకి పాకిస్తాన్ గుర్తు వస్తుంది. పదేళ్ల దేశ పురోగతి ప్రోగ్రెస్ కార్డు బీజేపీ విడుదల చేయాలి. పదేళ్ల పాలనా వైఫల్యాలను కప్పించుకునేందుకు గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. దేశ ప్రధానిని, ప్రధాని కుర్చీని కాంగ్రెస్ ఎప్పుడూ అగౌరవ పరచలేదు. డిపాజిట్లు కూడా రాని చోట మెజారిటీ సీట్లు వస్తాయని బీజేపీ బీరాలు పలుకుతోంది. మోడీ గ్యారెంటీ వారంటీ ఖతమైంది" అని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు రాష్ట్ర ప్రజల తరఫున సోనియా గాంధీని ఆహ్వానించామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# సోనియాతో రేవంత్ భేటి

## రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు వస్తానని హామీ



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతోన్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న దశాబ్ది ఉత్సవాలకు రావాలని సోనియాగాంధీని ఆయన కోరారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ప్రత్యేకంగా సోనియా గాంధీతో భేటీ అయ్యారు. సోనియాతో భేటీ ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆమెను చీఫ్ గెస్ట్ గా పిలవాలని ఇప్పటికే తెలంగాణ కేబినెట్ తీర్మానించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడంపై సోనియా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ఈ వేడుకలకు ఆహ్వానిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

### కేజ్రీ పిటిషన్ తక్షణ విచారణకు...

# సుప్రీం నో



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్ బెయిల్ పొడిగింపు అభ్యర్థనను తక్షణం విచారించేందుకు సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ మంగళవారం నిరాకరించింది. విచారణ నిమిత్తం పిటిషన్ లిస్టింగ్‌పై తదుపరి ఆదేశాల నిమిత్తం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌కు ఈ పిటిషన్‌ను బెంచ్ నివేదించింది. జూన్ 1న ముగియనున్న తన మధ్యంతర బెయిల్ గడువును వైద్య కారణాలపై ఏడు రోజులు పొడిగించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ కేజ్రీవాల్ కోరారు. లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మార్చి 21న అరెస్టు చేసిన కేజ్రీవాల్‌ను మధ్యంతర బెయిల్‌పై విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఈ నెల 10న ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానికి వీలుగా మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలన్న కేజ్రీ విజ్ఞప్తికి సుప్రీం కోర్టు అంగీకరించింది. కొన్ని వైద్య పరీక్షల కోసం సిఎం కేజ్రీవాల్‌కు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ గడువును పొడిగించాలని ఆయన తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి చేసిన వినతిని వెంటనే పరిశీలించేందుకు న్యాయమూర్తులు జెకె మహేశ్వరి, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం నిరాకరించింది.

### ఏపీ సీఎం జగన్‌పై గులకరాయి దాడి కేసులో

## నిందితుడికి బెయిల్



అమరావతి : ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పై గులకరాయి దాడి కేసులో నిందితుడు సతీష్‌కు బెయిల్ మంజూరయ్యింది. ఈ సందర్భంగా విజయవాడ కోర్టు సతీష్‌కు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. శని, ఆదివారాలు పీఎస్‌లో సంతకం చేయాలని కోర్టు ఆదేశించింది. రూ. 50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం జగన్ విజయవాడలో బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సుపై నిలబడి మాట్లాడుతుండగా సీఎంపై గులకరాయితో దాడి చేశారు. ఈ దాడిలో జగన్‌కు నుదుటిపై గాయమై రక్తస్రావమైంది. పక్కనే ఉన్న మరో మంత్రికి సైతం గాయాలయ్యాయి. ఈ కేసును నమోదు చేసుకున్న పోలీసులు సతీష్ అనే నిందితుడిని అరెస్టు చేసి నెల్లూరు జైల్లో ఉంచారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు పలుమార్లు పిటిషన్ దాఖలు చేసుకోగా విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.


## సంక్షేమ పథకాలు, విధానాలు పేదలకు అందడంలేదు: చిదంబరం



కొజికోడ్(కేరళ): దేశంలోని వివిధ సంక్షేమ పథకాలు, విధానాలు పేదలకు అందడం లేదని(నాట్ పైవోటెడ్) సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పి.చిదంబరం అన్నారు. పథకాలు, విధానాలు పేదలకు అందితేనే సమ సమాజం ఏర్పడుతుందని చిదంబరం అన్నారు. ఎంపి వీరేంద్ర కుమార్ స్మారక కార్యక్రమంలో 'ఇన్ క్లూజివ్ గ్రోత్: మిత్ అండ్ రియాలిటీ' అనే అంశంపై చిదంబరం ప్రసంగిస్తూ ఈ విషయాలు తెలిపారు. "ఒకదానికొకటి ప్రతిబింబించే ఆర్థిక, సామాజిక సోపానక్రమాలను మనం అర్థం చేసుకోకపోతే, మన పాలసీలు దిగువ వర్గానికి అందకపోతే, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, ఇతర అణగారినవర్గానికి అందకపోతే మనది సమసమాజం అనిపించుకోదు" అన్నారు. సమ సమాజాన్ని నిర్మించడం ద్వారానే సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ నేత చిదంబరం ఉద్ఘాటించారు.

## కన్యాకుమారిలో ప్రధాని మోడీ

# ధ్యానం



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం దేశం అంతటా పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్యాత్మిక యాత్ర కోసం తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలోని ప్రసిద్ధ వివేకానంద రాక్ మెమోరియల్ వద్దకు ఈ నెల 30న చేరుకుంటారు. స్వామి వివేకానంద ధ్యానం చేసిన ప్రదేశంలోనే 73 ఏళ్ల ప్రధాని మోడీ తన బస సమయంలో 24 గంటల పాటు ధ్యానం చేస్తారు. రమణీయమైన వివేకానంద రాక్ మెమోరియల్ దేశం దక్షిణ కొనన కన్యాకుమారి తీరం వద్ద సముద్ర మధ్యలో తమిళ రుషి తిరువళ్లువర్ ఏకశిలా విగ్రహం సమీపంలో ఉంది. మూడవ దఫా విజయమే లక్ష్యంగా ఉన్న ప్రధాని మోడీ గురువారం (30) సాయంత్రం కన్యాకుమారికి వచ్చి, జూన్ 1న ఢిల్లీకి తిరిగి బయలుదేరుతారు. ఏడు విడతల లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ జూన్ 1న ముగియనున్నది. వోట్ల లెక్కింపు 4న జరుగుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ముందు ప్రధాని మోడీ కాషాయ దుస్తులతో కేదార్‌నాథ్ సమీపంలోని పవిత్ర గుహలో ధ్యానం చేశారు. ఆనాటి ఆయన ఫోటో బయటకు వచ్చింది కూడా. ఇది ఇలా ఉండగా, ప్రధాని మోడీ ఈ నెలలో ఎన్‌డిటివికి ఇంటర్వ్యూ ఇస్తూ, 'ప్రభంజనం మాకు అనుకూలంగానే ఉన్నది. దాని గురించి నేను చెప్పవలసింది ఏమీ లేదు. మాదే పైచేయి. ప్రతి ఒక్కరికీ అది తెలుసు' అని అన్నారు.

### రాష్ట్ర అధికారిక చిహ్నంలో...

## కాకతీయ తోరణం ఉండదు

**: సీఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ : రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క - సారక్క, నాగోబా జాతర స్ఫూర్తికి అద్దం పట్టేలా చిహ్నం ఉంటుందన్నారు. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. అందెశ్రీనే కీరవాణిని ఎంపిక చేశారు.

కీరవాణి వ్యవహారంతో నాకు సంబంధం లేదు. ఎవరితో సంగీతం చేయించువాలనేది అందెశ్రీ నిర్ణయానికే వదిలేశాను అని పేర్కొన్నారు.

# దళితుల హక్కులను లూటీ చేసిన ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ: ప్రతిపక్షాలు తనపై చేస్తున్న వివిధ రాఓపణలను చెత్తగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో 400కి పైగా సీట్లను ఎన్‌డిఎ కూటమి గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ జూన్ 1న జరిగే చివరి దశ ఎన్నికల తర్వాత కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలకు ఈ చివరి దశ ఎన్నికలతో కథ సమాప్తమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికలలో రిజర్వేషన్లను తెరపైకి తీసుకువచ్చిన ప్రతిపక్షాలపై ఆయన మండిపడ్డారు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి వర్గాలు ప్రతిపక్షాలను కొన్ని పార్టీలు దశాబ్దాలుగా లూటీ చేశాయని ఆరోపించారు. రాత్రికిరాత్రే విద్యా సంస్థలను మైనారిటీ సంస్థలుగా ప్రతిపక్షాలు మార్చాయని ఆయన ఆరోపించారు. వెనుకబడిన తరగతులకు తాము సానుభూతిపరులమని చెప్పుకునే ప్రతిపక్షాలు నిజానికి దళితులు, గిరిజనులకు బద్ధ శత్రువులని ఆయన ఆరోపించారు. జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీని ఉదహరిస్తూ ఆ యూనివర్సిటీకి మైనారిటీ హోదా ఇచ్చి అక్కడ రిజర్వేషన్లను అంతం చేశాయని ఆయన చెప్పారు. అదే విధంగా దేశవ్యాప్తంగా దాదాపు 10,000 యూనివర్సిటీలు ఉన్నాయని, అక్కడ ఎస్‌సి, ఎస్‌టిల నుంచి రిజర్వేషన్ల హక్కును లాక్కున్నాయని ఆయన చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రాజ్యాంగ స్ఫూర్తిని అతిక్రమించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్రలు స్పష్టంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. మైనారిటీ కోటా ఇవ్వడం ద్వారా తన ఓటు బ్యాంకును సంతృప్తి పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ తరాలను నాశనం చేస్తోందని ఆయన ఆరోపించారు.

దళితులు, ఎస్‌సిలు, ఓబిసి సోదర సోదరీమణుల కోసం పోరాడవలసిన బాధ్యత తనపైన ఉందని ఆయన స్పష చేశారు. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను నిలిపివేస్తుందా అన్న ప్రశ్నకు కాంగ్రెస్ ఇప్పటికే ఆ పాపాన్ని మూటగట్టుకుందని, అందుకే అసత్యాలు ప్రచారం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

# సంపాదకీయం

బుధవారం, మే 29, 2024

## 'రుతుస్రావ సెలవులు' మహిళల హక్కు...!

దేశ కార్మిక చట్టాలు అనేక రకాలైన సెలవులకు సంబంధించిన నిబంధనలు కలిగి ఉన్నప్పటికీ నేటికీ మహిళలకు అత్యవసరమైన 'రుతు స్రావ సెలవుల (మెనుస్ట్రువల్ లీవ్)' చట్టాలను చేయడంలో తటపటాయిస్తున్నట్లు విధితమవుతున్నది. లింగ అసమానతల సమాజంలో సహజ శారీరక సమస్య అయిన "బహిష్టులు లేదా పీరియడ్స్ లేదా రుతుస్రావాలను (మెనుస్ట్రువల్ సైకిల్)" మహిళలకు మాత్రమే కేటాయించడంతో పురుష సమాజానికి ఆ సమయంలో మహిళలు పడే మహా వేదనలు అర్థం కావడం లేదు. సాధారణంగా పీరియడ్స్ సమయంలో 3 నుంచి 5 రోజుల పాటు అధిక రక్తస్రావంతో పాటు తీవ్ర కడుపు నొప్పిని అనుభవిస్తూ ఉంటారు. పీరియడ్స్ వచ్చాయని మహిళలు బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడరు, చెప్పినా సమాజం దానిని చులకన భావంతో చూస్తుందని కూడా మహిళా సమాజం భయపడడం జరుగుతోంది. సాధారణంగా రుతుస్రావ నొప్పిని కడుపు నొప్పిగా కప్పిపుచ్చడానికి లేదా మరో ఇతర అనారోగ్యమని చెప్పడానికి మహిళలు ఇష్టపడతారు. ఆధునిక స్త్రీ పురుష సమాజం రుతు ఆరోగ్యం పట్ల బహిరంగంగా చర్చించడానికి, వారి బాధలను అర్థం చేసుకోవడానికి ముందుకు రావాలి. బహిష్టు సమయ బాధలను మన ఇంట్లోనా మహిళలు కూడా అనుభవిస్తున్నప్పటికీ కార్యాలయాల్లో పని చేసే మహిళలు పడుతున్న బాధలను మాత్రం చులకనగా చేసి చూడడం, అమానవీయంగా ఎగతాళిగా ప్రవర్తించడం మానుకొని బహిష్టు కాలపు సెలవుల అవసరం గూర్చి చర్చించడం సత్వర అవసరంగా భావించాలి. రుతుక్రమ సెలవుల విధానాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నప్పటికీ భారత మహిళలకు ఈ సదుపాయం కల్పించడంలో పాలకుల దృష్టి పడడం లేదు. బహిష్టు సమయంలో విధులు నిర్వహించని మహిళలకు జీతంతో కూడిన లేదా జీతం చెల్లించని సెలవులుగా కొద్ది దేశాలు తమ చట్టాలను చేసి ముందుకు సాగుతున్నాయని, ఇలాంటి దేశాల నియమనిబంధనలను చూసి భారత ప్రభుత్వం కూడా అదే విధమైన చట్టాలను చేయాలని మహిళాలోకం కోరుకుంటున్నది. ప్రసూతి సెలవుల వలె రుతుస్రావ సమయ సెలవుల వెసులుబాటును కలిపించడం ద్వారా లింగ సమానత్వ సాధనకు మరో నవ్య అడుగుగా భావించాలి. రుతుస్రావ సమయంలో మహిళలకు 'డిస్మెనోరియా' అనబడే తీవ్ర నొప్పి కలుగుతుంది. అధిక శాతం మహిళలు పీరియడ్స్ సమయంలో ఏకాగ్రతను హరింపజేస్తూ, సాధారణ పని తీరుకు అంతరాయాలు కలిగిస్తూ, కొన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పీరియడ్స్ సమయంలో మహిళలు భావోద్వేగ, ప్రవర్తనపరమైన సమస్యలను (ఎమోషనల్ అండ్ బిహేవియరల్ సిండ్రోమ్) ఎదుర్కొంటున్నారు. రుతుస్రావ సమయాల్లో అధిక శాతం మహిళలు ఆందోళన, ఉద్రిక్తత, అణగారిన మానసిక స్థితులు, మూడ్ స్వింగ్, ఏకాగ్రత లోపం, సామాజిక ఉపసంహరణ, నిద్ర లేమి, కడుపు నొప్పి లాంటి అనారోగ్యాలను అనాదిగా అనుభవిస్తున్నారు. రుతుస్రావ సమయంలో పాటించాల్సిన పద్ధతులను వివరించడానికి, సామాన్య మహిళలకు/బాలికలకు అవగాహన కల్పించడానికి 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున ప్రపంచ దేశాలు "రుతుస్రావ ఆరోగ్య దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. రుతుస్రావ ఆరోగ్య దినం-2024 నినాదంగా "రుతుస్రావ హిత ప్రపంచ నిర్మాణంలో ఏకమవుదాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. 2003లో ఐరాస ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సభ్య దేశాలకు సందేశమిస్తూ బహిష్టు సెలవులు మహిళల హక్కుగా భావించాలని సూచించింది. 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున "ప్రపంచ రుతుస్రావ పరిశుభ్రత దినం" పాటించాలని డబ్ల్యూహెచ్ఓ అంగీకరించింది. 1912లోనే కేరళ రాష్ట్రంలోనే ఒక పాఠశాల విద్యార్థినులకు బహిష్టు సెలవులు మంజూరు చేయడం జరిగిందని గమనించాలి.


తెలంగాణ రాష్ట్రంలో
www.telanganakeratam.net
తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను
రాష్ట్రంలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్.సి ఇంఛార్జీలు, మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అక్రమాలను బయటకు తీయాలనుకుంటున్నారా అయితే తెలంగాణ కెరటం యాజమాన్యంతో చేతులు కలపండి మేము మీ వెంట ఉంటాం.
అర్హత నిజం నిర్భయంగా రాయగలిగే సత్తా ఉండాలి అదే మీ అర్హత.
సంప్రదించండి : 97033 50663


## నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి

### - జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి కమిషనర్ కార్యాలయంలో శిక్షణ

### -కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ






తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగాబీ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - లిభారతీయ న్యాయ సంహిత ( బి ఎస్ ఎన్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బి ఎస్ ఎ)-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు చుట్టూ జరుగుతున్న నేరాల గురించి పోలీస్ కమిషనర్ క్లుప్తంగా వివరించారు. కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులకు,తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ 2 శ్రీధర్, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, నూతన చట్టాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ విజయభాస్కర్ పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో విప్లవవీరులకు స్ఫూర్తి ప్రదాత సావర్కర్

### - సావర్కర్ జీవనం ప్రతి యువకుడి హృదయాన్ని ఉర్రూతలూగించింది

### - బ్రిటీష్ ప్రభుత్వం విధించిన జైలు శిక్ష జీవత ఖైదులో అంతులేని యాతనలు పడ్డ మహనీయుడు సావర్కర్

### - బీజేపీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 28 :భాజనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం - మెదక్‌చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, మదన్‌లాల్ డింగ్రా, అనంతలక్ష్మణ కన్హరే, ఉధమ్ సింగ్ వంటి ఎందరో విప్లవవీరులకు స్ఫూర్తి ప్రదాత శ్రీ వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ అని బీజేపీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్, నిజాంపేట్ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ అన్నారు. వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంజా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాతృ భూమి కోసం మరణం కూడా జననం లాంటిదే అని చాటి చెప్పిన మహా నాయకుడు సావర్కర్ అని తెలిపారు. స్వాతంత్ర వీర సావర్కర్ జీవనం ప్రతి యువకుడి హృదయాన్ని ఉర్రూతలూగించిందని, బ్రిటీష్ ప్రభుత్వం విధించిన జైలు శిక్ష జీవత ఖైదులో అంతులేని యాతనలు పడ్డ మహనీయుడు సావర్కర్ అని పేర్కొన్నారు. సావర్కర్ రచించిన '1857 - ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం' బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్ళు పరుగెత్తించిందని, స్వాభిమాన దేశీయుల హృదయం విప్లవం వైపు సాగేందుకు పురిగొల్పగా.. ఈ విషయాన్ని గమనించిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం ముద్రణకు మందే పుస్తకాన్ని నిషేదించిన విషయం విజయ్‌కుమార్ గుర్తు చేశారు. హిందూ ఐక్యతకు కులం ఓ అడ్డుకట్ట అని దాని ఆవశ్యకతను ప్రజలకు నొక్కి చెప్పారని, అందుకు విద్య ప్రధాన మాధ్యామని, అన్ని కులాల విద్యార్థులు చదువుకునేలా సమ్మిశ్రిత పాఠశాలలను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. 1964 లో మహారాష్ట్ర ప్రభుత్వం 'అప్రతిహత స్వాతంత్ర్యవీర' అనే బిరుదునిచ్చిందని,బ్రిటీష్ సింహాసానాన్ని తునతునకలు చేయడానికి పోరాటం చేసిన విప్లవ వీరుడు,హిందూ సమాజ ఏకత్వానికి కృషిచేసి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుని ఆజీవన పర్యంతంభారతమాత కొరకు అంకితమైన సర్వస్వత్యాగి,స్వాతంత్ర్య వీర వినాయక దామోదర సావర్కర్ అన్నారు. అంతకు ముందు సావర్కర్ జయంతి సందర్భంగా ఆయన నివాళ్లులు అర్పించారు.

## యుగపురుషుడు.. ఎన్టీఆర్ చేర్యాల లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 28:

పార్టీ స్థాపించిన 9 నెలల వ్యవధిలోని ముఖ్యమంత్రిగా ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు యుగపురుషుడని, సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన చిరస్మరణీయునిగా ప్రజల మదిలో ఉంటారని తెలుగుదేశం పార్టీ చేర్యాల మండల అధ్యక్షుడు ఎల్లా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి మాలలువేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ..సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జరిగిన పాలనకు ఎన్టీఆర్ ఆద్యులని అన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని,రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ కొనియాడారు. ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యకమంలో,పట్టణ కార్యదర్శి నంగి శ్రీరాములు,తెలుగు యువత రాష్ట్ర నాయకులు మధుసాగర్ గౌడ్, పట్టణ జనరల్ సెక్రెటరీ పాము శివలింగం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి ఎక్బాల్,సురేష్, ఎన్టీఆర్ అభిమానులు పిల్లి రవి, గణేష్ తివారి తదితరులు పాల్గొన్నారు..

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు వ్యవసాయ అధికారి మల్లేశం



దుబ్బాక:మిరుదొడ్డి,మే28: (తెలంగాణకెరటం)

నకిలీ విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి మల్లేశం హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను పోలీస్ అధికారులతో కలిసి మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతులు విత్తనలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా రసీదులు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని లేదంటే దుకాణదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే డీలర్లు విత్తనాలు విక్రయించాలని,నిబంధనలు ఉల్లంఘించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బిక్యా నాయక్, ఏఈవోలు సాయికుమార్, లోహిత్ పలువురు పాల్గొన్నారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల సలహాదారు రిటైర్డ్ ఏస్ఈఎన్.రంగారెడ్డి మృతి ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీరని లోటు

### - డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 28)

నీటి పారుదల ప్రాజెక్టుల సలహాదారు రిటైర్డ్ రంగారెడ్డి మృతి ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీరని లోటని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. హైదరాబాద్లో వారి స్వగృహం కు వెళ్లి రంగారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూపాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం రూపకల్పన చేసిన గొప్ప ఇంజనీర్ అని,ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు,ఇప్పటివరకు ఆయనతో మంచి సంబంధం ఉండేదని,కే ఎల్ ఐ, పాలమూరు- రంగారెడ్డి ,భీమా, కోయిల్ సాగర్, మొదలైన ప్రాజెక్టుల రూపకల్పనలో రంగారెడ్డిది పాత్ర ఎంతో కీలకం అని అన్నారు అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా తన అనుభవంతో రూపకల్పన చేయడంలో కృషి చేశారని,పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ప్రకటించాలి

### - కోరుట్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మానుక ప్రవీణ్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,28 :

నటరత్న, పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత రత్న అవార్డు ప్రకటించాలని పుట్టిన కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం టిడిపి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండ వేసి, అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ స్థాపించిన 09 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. 02 రూ.లకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, గృహ నిర్మాణ పథకం, మహిళలకు 50% రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, తదితర ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చరిత్ర లో ఎప్పటికీ నిలిచి పోయారని అన్నారు. తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుల గజెల్లి రాజ గణేష్, ఏనుగందుల శ్రీనివాస్, రఫియొద్దీన్, కటకం మహాదేవ్, పాతర్ల విజయ్ కుమార్, బద్దం మోహన్, బాలె మారుతి, అంజయ్య, నజీర్, చిలువేరి మహేశ్వరి, బి.విజయ, సద్మాసుల శాంత, రాణి, వాణి, లక్ష్మి, దివ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ తో జువ్వాడి ఓటమికి కారణమైన నిందితులను శిక్షించాలి

## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్





**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,28 :**

ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణమయిన వారిని వెంటనే గుర్తించి, కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ లు చేసి, ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా, కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ఫోన్ ట్యాపింగ్ ద్వారా ముందుగానే గుర్తిస్తూ, వారి అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేసి, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను, కౌన్సిలర్లను నాయకుల బలవంత పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడిలను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్ లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని, దీనికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు బాధ్యత వహించి, పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు, సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు. అనంతరం కోరుట్ల ఆర్డీఓను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాల్గొన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎండి.అన్వర్, లోకిని వెంకీ, నాయకులు సంఘ లింగం, నజ్జు, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, వసీం, మాజీ కౌన్సిలర్ ఖయ్యుమ్, పసుల కృష్ణ ప్రసాద్, తుపాకుల బాజన్న, మైనారిటీ నాయకులు ఎం.డి రజి, ఏఆర్ అక్బర్, సోగ్రాభి, చిట్యాల లక్ష్మీనారాయణ, బలిజ శివ, వోలపు రాజేష్, గడేల అశోక్, దండిక కిషోర్, చిట్యాల సందీప్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాను కల్తీ రహిత విత్తనాల జిల్లాగా తీర్చిదిద్దాలి

- రాబోయే 30 రోజులు చాలా కీలకం
- పోలీసు అధికారులు, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి
- దుకాణాల్లో, ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు
- నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు
- అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం
- నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం
- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం
- నకిలీ విత్తనాలలో ఎంతటి వారున్నా వదిలిపెట్టంపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ
- సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు పోలీస్ స్టేషన్ల వారీగా ఏర్పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్
- అధికారులు సిబ్బందితో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ







**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూనకిలీ విత్తనాలు మరియు పురుగుల మందులను అరికట్టుట గురించి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో మండల అగ్రికల్చర్ అధికారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి నకిలీ విత్తనాలు మరియు పురుగుల మందుల పై ఇన్ఫర్మేషన్ వచ్చే విధంగా రైతులతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గత మూడు సంవత్సరాల నుండి నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని. మరియు వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని. సంబంధిత నిందితులను బైండోవర్ చేయాలని సూచించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా మరియు అమ్మిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులదని పోలీసు అధికారులు సూచించారు. రాబోవు ఒక నెల రోజులు చాలా కీలకమని ట్రాన్స్పోర్ట్స్ మరియు ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచాలని, పాత నేరస్తుల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు.మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ప్రతి విషయం షేర్ చేసుకుని సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. షాప్ పేరు లేకుండా విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు గ్రామాలలో తిరుగుతూ విడి విత్తనాలు అమ్ముతారు ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారుసీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.విత్తనాలు మరియు పురుగుల మందుల గోదాములు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి అవగాహన ఉండాలని గోదాముల పై నిఘా ఉంచాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో టాస్కోర్స్, ఇంటలిజెన్స్ టీమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని.నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు జిల్లాలో ఉండకుండా ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.విపిఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) సంబంధిత గ్రామ రైతులతో మాట్లాడి నకిలీ విత్తనాలు గురించి ఆరా తీయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు కలిసి సమన్వయంతో విధులు నిర్వహించి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు జిల్లాలో లేకుండా రూపుమాపాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వాట్సాప్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని కమిషనర్ గారు సూచించారుఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్న

# దుబ్బాక లో విత్తనాలు దొరకకపోవడంతో అన్నదాతలు ఆందోళన

- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు విత్తనాల కోసం కానీ ఎరువుల కోసం కానీ ఎదురుచూసిన దాఖలాలు లేవు
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి
- విత్తనాలు దొరకకపోవడంతో అన్నదాతలు ఆందోళన

**దుబ్బాక:మే28,(తెలంగాణ కెరటం)**



అధికారుల అలసత్వం ప్రభుత్వం నిర్లక్ష్యము తెలియదు కానీ రైతులకు విత్తనాలు దొరకగా ఆగ్రోస్ షాపుల ముందు రైతులు క్యూ లైన్ లో వేచి చూసిన విత్తనాల దొరకకపోవడంతో అన్నదాతలు ఆందోళన చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో రైతులు జిగులు పత్తి విత్తనాల కోసం రైతులు ఆగ్రోస్ షాపుల ముందు క్యూ లైన్ లో వేచి చూసిన విత్తనాలు దొరకకపోవడంతో ఆగ్రహించిన రైతులు కడుపు మంటతో షాపుల ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు విత్తనాల కోసం కానీ ఎరువుల కోసం ఎదురుచూసిన దాఖలాలు లేవు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.మార్కెట్లో విత్తనాలు లేకపోవడంతో అసలే వర్షాకాలం ప్రారంభమైందివిత్తనాలు వేసుకునే సమయంలో రైతులకు విత్తనాలు లేకపోవడంతోఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు మేలు జరగడం ఏమో తెలియదు కానీ రైతులకు ఐతే పూర్తిస్థాయిలో ఇబ్బందులు అయితే కలుగుతున్నాయని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కావలసిన విత్తనాలను ఎరువులను అందుబాటులో ఉంచాలనిలేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురిస్తుందని అన్నారు.

# రైతులకు జీలుగు విత్తనాలు అందజేయాలి

## - ఉమ్మడి దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు మంజూర్



**తెలంగాణ కెరటం:రాయపోల్ ప్రతినిధి: మే 28**

రైతులకు జిలుగ విత్తనాలు అందించడంలో అటు ప్రభుత్వం. ఇటు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉమ్మడి దౌల్తాబాద్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు రాజ్యం మంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు ముందస్తుగా జిలుగు విత్తనాలు అందకపోవడంతో రైతులు షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు అని. అయినప్పటికీ జిలుగు విత్తనాలు వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు జిలుగు విత్తనాలు అందించాలన్నారు . వానాకాలం సీజన్లో రైతులకు ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రారంభ దశలోని జిలుగు విత్తనాలు అందించాలని ప్రభుత్వం రానున్న ఖరీఫ్ లో విత్తనాలు ఎలా అందిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాయపోల్ మండలానికి ఇన్చార్జి ఏఓ ఉండడంవల్ల ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో రైతులకు తెలవని పరిస్థితి నెలకొంది అన్నారు రాయపోల్ మండలానికి పర్మనెంట్ మండల వ్యవసాయ అధికారి లేకపోవడం వలన మండల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. కేవలం ఏఈఓ ల ద్వారా సమస్యలను తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని. వారు కూడా సమయపాలన పాటించడం లేదని. దీంతో మండల రైతులకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి మండలానికి పర్మనెంట్ ఏవో ను నియమించి రైతులకు అందాల్సిన జిలుగు. పచ్చి రొట్టె విత్తనాలతో పాటు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఎప్పటికప్పుడు వీటి అమ్మకాలపై వ్యవసాయ అధికారులు నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని ఫర్టిలైజర్ దుకాణ షాపుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు మండల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# గుల్పర్తి గ్రామంలో అనుమతి లేని ఇంటి నిర్మాణం

## - పచ్చంటి పరుశురాములు ఆరోపణ

## - తన ఇంటి వద్దనే ఓ వ్యక్తి తన సొంత స్థలాన్ని ఆక్రమించిన ఆరోప.

## - మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన పట్టింపు లేనట్టు వ్యవహరిస్తున్నట్లు ఆయన అన్నారు



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 28**

:రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ఉన్న పచ్చంటి పరశురాములు ఇంటి ముందు ఉన్న సొంత సొంత భూమిలో ఒక వ్యక్తి ఇల్లు కట్టడం జరుగుతుందని పరశురాముల ఆరోపించారు. తన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మాణం అనుమతి లేకుండా నిర్మించడం జరుగుతుందని రామాయంపేట మున్సిపాలిటీ కమిషనర్, అధికారులకు, తహసిల్దార్, చివర జిల్లా కలెక్టర్ సైతం ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. పార్టీ అధికారులు లంచాలు తీసుకొని అక్రమ కట్టడాలను నిలిపివేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఓ రైస్ మిల్ నిర్మించుకుంటానని దానికి పర్మిషన్ కావాలని ఎన్ని సార్లు తెలిపిన నేటి వరకు పర్మిషన్ ఇవ్వలేదు అన్నారు. చేతులు తడుపునది ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదంటూ ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కుల గణన అనంతరం జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్ల అమలతో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

## - బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎలిమినేటి శ్రీశైలం డిమాండ్




**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(మే 28):**

కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం కుల గణన అనంతరం బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ల అమలుతో ఎన్నికలు నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెలిమినేటి శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని వారి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఎంబీసీలకు వర్గీకరణతో కూడిన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదని వెల్లడించారు. బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలుతో ఎన్నికలునిర్వహించాలని ,డిమాండ్ చేయని రాజకీయ పార్టీలు బీసీ ద్రోహులే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధిస్తే కోలా జనగణన నిర్వహించి స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే కుల జనగణన నిర్వహించిన అనంతరం జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శ్రీశైలం డిమాండ్ చేశారు, గతంలో స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ 33% ఉంటే టిఆర్ఎస్ ప్రభుత్వం 25 శాతానికి తగ్గించి 18% బీసీ కులాల రిజర్వేషన్ అమలు చేసి రాజకీయంగా బీసీ కులాలకు తీరని ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో బీసీ కులాల సంఘాలు కుల జనగణన అనంతరం జనాభా దామాషా ప్రకారం పిసి రిజర్వేషన్ అమలుతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు, బీసీ రిజర్వేషన్ పై కలిసి వచ్చే సంఘాలు రాజకీయ పార్టీలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎం గౌడ్ ,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పంబలి బాలస్వామి, బిఎల్ఎఫ్ నాయకులు అనిల్, మహేష్ ,రుద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

## నలుగురు అరెస్ట్ రిమాండ్ తరలింపు



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 28:

మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన సర్వే నెం.225,226 లలో వెయ్యి గజాల స్థలాన్ని 80 లక్షలకు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించిన కేసులో తూప్రాన్ సబ్ రిజిస్టర్ రమణ తో పాటు 8 మందిని (గతంలో నాలుగురిని) అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన ఎస్సై కరుణాకర్ రెడ్డి.

## రూల్స్ ప్రజలకు కానీ పోలీస్ వాళ్లకు కాదు అంటున్న మెట్పల్లి పోలీస్ డిపార్ట్మెంట్




. తెలంగాణా కెరటం :

మెట్పల్లి ప్రతినిధి బీ మెట్పల్లి పట్టణంలో, మెట్పల్లి పోలీస్ డిపార్ట్మెంట్కి చెందిన టు వీలర్ వేహ్కిల్ నంబర్ ప్లేట్ ఉండకపోవడం మళ్ళీ, డిపార్ట్మెంట్ వల్లే వేహకిల్స్ చెక్ చేస్తూ చలానాలు వెయ్యడం ఏంటి అని మెట్పల్లి ప్రజలు ప్రశ్నిస్తున్నారు..... చట్టాలనేది ప్రజలకు, ప్రజలకు పాలకులకు, అధికారులకు ఒకేలా ఉండాలని, అలాంటి సిట్యుయేషన్ మెట్పల్లి పట్టణంలో లేదు అని ప్రజలు వాపోతున్నారు.

## ఆరోగ్య కేంద్రానికి టేబుల్ డొనేట్ చేసిన మల్లేష్ పటేల్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 28

పూడూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లో డ్రెస్సింగ్ టేబుల్ డొనేట్ చేసిన సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ ఈ కార్యక్రమంలో భీమమ్మ సిస్టర్ ఆశ వర్కర్ ఉమాదేవి పూడూరు బూత్ అధ్యక్షులు సత్యనారాయణ పూడూరు మండల ఉపాధ్యక్షులు శ్రీశైలం బిజెపి నాయకులు సుభాన్ గారు బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది...

## అదనపు కలెక్టర్ ను గేరావు చేసిన రైతులు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 28

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేరు మండలం బిబిపేట్ లో జొన్నల కొనుగోలు కేంద్రం తనిఖీ చేసేందుకు వచ్చి వెళ్తున్న సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి వాహనాన్ని రైతులు అడ్డుకొని గేరావ్ చేశారు . జొన్నల కొనుగోళ్లు జాపం పట్ల రైతులు కన్నెర్ర చేశారు. కొనుగోలు చేసిన జొన్నలను తిరిగి పంపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జొన్నల కొనుగోలు తేదీని పెంచాలని డిమాండ్ చేశారు

# ఫోన్ ట్యాపింగ్ నిందితులను కఠినంగా శిక్షించాలి

### - కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,28

: ఫోన్ టాంపింగులకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజి మంత్రులు కేటీఆర్, హరీష్ రావులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని, కఠినంగా శిక్షించాలని కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాప్ చేసి, నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో నర్సింగరావు కదలికలు తెలుసుకొని, ఆయన ఎవరెవరిని కలుస్తున్నారో వారందరినీ మాజి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు ముందే హెచ్చరించారని ఆరోపించారు. తమ కదలికలను ముందే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను తాము కలుస్తున్నామన్న పక్కా సమాచారంతో వారందరినీ కూడా ముందే కలిసి కోట్ల రూపాయల డబ్బు సంచులు గుమ్మరిస్తూ, బాండ్ పేపర్లు రాయించుకుని, ప్రజలను కౌన్సిలర్లను, నాయకులను, మండల స్థాయి నాయకులను, గ్రామ స్థాయి నాయకులను, ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను టాంపింగ్ చేస్తూ వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి నర్సింగరావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్ళు ఆనాడు వ్యవహరించారని అన్నారు. పక్క సమాచారంతో ముందస్తుగా తమ ఫోన్లన్నీ టాంపింగ్ చేసి నర్సింగరావు ఓటమికి కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాంపింగ్ చేయడం వల్లనే కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి చవి చూశారని తెలిపారు. ఏ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, హరీష్ రావు, కేటీఆర్, ప్రస్తుత కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాంపింగ్ వ్యవహారంలో ఎవరైతే కీలక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారో వాళ్ళందర్నీ వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంతెన గంగానర్సయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లె నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, నర్సయ్య, రమేష్, సురేష్, తోట నర్సయ్య, గడ్డం మల్లారెడ్డి, మర్రిపెల్లి జనార్దన్, బిట్కూ సహదేవ్, ఆర్మూరి గంగాధర్, తుక్కారం జక్కుల రాజన్న, వెంకటి, సరికేల్లా నరేష్, సైదు గంగాధర్, ఆశిరెడ్డి రాజేశం, తెలు రాజ్ కుమార్, ఎండీ రహీం, రాజు, అశోక్, శ్రీను, నాగునూరి గంగాధర్, అజయ్ రెడ్డి, వెంకట్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌కు వెళ్ళేందుకు చోరీలకు పాల్పడతున్న దొంగ అరెస్టు

తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి




సొంత ఇంటి నిర్మాణంతో పాటు దుబాయ్‌కు వెళ్ళేందుకు చోరీలకు పాల్పడతున్న అంతర్ జిల్లా దొంగను సిసిఎస్ మరియు మట్వాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు అరెస్టు చేసిన నిందితుడి నుండి సుమారు 22లక్షల రూపాయల విలువల్కెన 270 గ్రాముల బంగారు అభరణాలతో పాటు, రెండు ద్విచక్రవాహనం, 50వేల రూపాయల నగదు, ఒక మొబ్కెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ వివరాలను వెల్లడిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, సంకేపల్లి గ్రామం, ప్రస్తుతం సిద్దిపేట జిల్లా చేర్యాలలో నివాసం వుంటున్న జింక నాగరాజు ద్విచక్ర వాహన మెకానిక్‌గా పనిచేస్తూనే ద్విచక్ర వాహనాల క్రమవిక్రయాలతో వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో పాటు మరింత పెద్ద మొత్తంలో డబ్బును సులభంగా సంపాదించాలనేఆలోచనతో ద్విచక్రవాహనాలు చోరీ చేసి వాటిని అమ్మి డబ్బును జమ చేయలనుకున్నాడు. ఈ ఇదే ఆలోచనతో నిందితుడు 2011 నుండి కరీంనగర్,జమ్మికుంట,కామారెడ్డి,సిద్దిపేట,వేములవాడతో మరికొన్ని ప్రాంతాల్లో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కి జ్కెలు పాల్కెనాడు. జ్కెలులో జీవితం అనంతరం కుడా నిందితుడిలో ఎలాంటి మార్పు రాకపోగా, ద్విచక్రవాహనాలు చోరీలకు స్వస్తి పలికి తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు సిద్దపడి నిందితుడు 2016 సంవత్సరం నుండి 2022 వరకు నిందితుడు వరంగల్, జనగాం సిద్దిపేట, భూపాల్‌పల్లి జిల్లాల్లో మొత్తం 38కి పైగా తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో సంబందిత పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడుని పలుమార్లు అరెస్టు చేసిన జ్కెలుకు తరలించారు. గత సంవత్సరం మార్చ్ మాసంలో జ్కెలు నుండి విడుదల్కెన నిందితుడు తాను సొంత ఇంటి నిర్మాణంతో పాటు, దుబాయికి వెళ్ళేందుకు అవసరమయిన డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నిందితుడు మరో మారు చోరీలకు తెగపడ్డాడు.ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు జగిత్యాల, యాదాద్రి జిల్లాలో మొత్తం 20 చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో మట్టెవాడ, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున అలాగే ఇంతేజార్‌గంజ్, కెయూసి, హనుమకొండ,ఐనవోలు,నల్లబెల్లి,జనగాం,బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్డదగా, మట్వాడా, సుబేదారి పోలీస్ స్టేషన్లపరిధిలో రెండు ద్విచక్రవాహనాలు చోరీ చేయగా, జగిత్యాల నాలుగు చోరీలు, యాదాద్రి ఒక చోరీకి నిందితుడు పాల్పడ్డాడుఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్ అధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చోరీలు జరిగిన ప్రదేశాల్లో పోలీసులకు లభించిన అధారాలతో పాటు ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించి నిందితుడుని గుర్తించిన పోలీసులు నిఘా ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఈ రోజు నిందితుడు చోరీ చేసిన బంగారు అభరణాలను అమ్మేందుకు ద్విచక్రవాహనంపై వస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో నిందితుడి పట్టుకోనేందుకు మట్వాడా, సిసిఎస్‌పోలీసులు సంయుక్తంగా ఆర్.ఎన్.టి రోడ్డు వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై వస్తున్న నిందితుడుని పోలీసులు అనుమానంతో తనీఖీ చేయగా నిందితుడు వద్ద బంగారు అభరణాలు, పెద్ద మొత్తం నగదు లభించడంతో నిందితుడు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు తాను చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించాడు నిందితుడుని పట్టుకోవడంలో ప్రతిభ కనభరిచిన ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్‌తో పాటు సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్‌బారీ, అదనపు డిసిపి రవి, వరంగల్ ఎసిపి నందిరాంనాయక్, సిసిఎస్,మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, అసిస్టెంట్ అనాటికల్ అఫీసర్ సల్మాన్‌పాషా, సిసిఎస్ ఏఎస్ఐ శివకుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు నజీం, ఆహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, రాములు, వెంకన్న,కిరణ్‌కుమార్, నజీరుద్దీన్, శ్రీకాంత్‌తో పాటు మట్వాడా ఎస్.ఐ కుమార్ కానిస్టేబుళ్ళు అలీ, హరికుమార్ రాజేందర్,ఐటీకోర్ టీం కానిస్టేబుళ్ళు నగేష్,ప్రవీణ్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రామ కీర్తనలతో మార్మోగిన శివారు వెంకటాపూర్



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 28,

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ శివార్ వెంకటాపూర్ గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయాన్ని బంతిపూల తోరణాలతో అలంకరించి హనుమాన్ దేవాలయంలో చందనం,పాలాభిషేకం, గణపతి పూజ,నవగ్రహాల పూజ,కలశారాధన యజ్ఞం పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హనుమాన్ స్వాములు కార్తీక పంతులు,పురోహితులు వేద పండితుల మధ్య హెూమము నిర్వహించారు.వేద పండితులు హెూమం అనంతరం గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.తదనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించి భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ గురు స్వాములు మాట్లాడుతూ అష్ట ఐశ్వర్యాలతో గ్రామ,మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని,హెూమయజ్ఞం నిర్వహించామని అన్నారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ హెూమం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు హనుమాన్ స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తుమ్మల లక్ష్మి నర్సమ్మ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య,మాజీ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు,పుట్ట బాల్ నర్సయ్య బచ్చల జహంగీర్,కిషన్ గౌడ్,పుట్ట కిష్టయ్య,బచ్చల సతీష్,పుట్ట జహంగీర్,పుట్ట శ్రీధర్,పుట్ట కిష్టయ్య, దర్శనాల అనిల్,హనుమాన్ స్వాములు నాయకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సరైన తేమశాతం ఉన్నప్పుడే ధాన్యాన్ని మిల్లులకు పంపాలి

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 28:

మెదక్ జిల్లా శివంపేట మండలం చిన్నగొట్టుముక్కల గ్రామంలోఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు. మంగళవారం క్షేత్రస్థాయిలో శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల గ్రామంలో ఇందిరా క్రాంతి పదం ద్వారా చేపట్టిన కొనుగోలు కేంద్రాన్ని, నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ నుసంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ కొనుగోలు వేగవంతం చేయాలని తేమశాతం కరెక్ట్ గా ఉన్నప్పుడు మాత్రమే అటువంటి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలనిచెప్పారు. రవాణా సంబంధిత విషయాల్లో లారీలు కొరతలేదని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని వెంటనే ఆరబోసి కూలీలతో ధాన్యాన్ని తిరగబోత ప్రక్రియ చేయడం ద్వారా అనుకున్న తేమ శాతం లభ్యమవుతుందని తద్వారా కొనుగోలు ప్రక్రియ సులభతరం అవుతుందని రైతుకు గిట్టుబాటు ధర అందుతుందనివివరించారు.క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అధికారులు కొనుగోలు కేంద్రాల సమన్యల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకొని చర్యలుచేపడుతున్నామన్నారురైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో శివంపేట తాసిల్దార్ శ్రీనివాసులు ,ఫ్యాక్స్ సీఈఓ మధు, ఇందిరా క్రాంతి పదం సిసి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ టాంపింగ్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాశన్న యాదవ్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మే 28):

గత ప్రభుత్వంలో సీఎంగా వ్యవహరించినటువంటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు మాజి మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావు, ఫోన్ టాంపింగులకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆరోపించారు మంగళవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %డ% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ని ఫోన్ ట్యాప్ చేసి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి 2023 నవంబర్లో జరిగినటువంటి ఎన్నికలలో డాక్టర్ వంశీకృష్ణ యొక్క అడుగులను గుర్తిస్తూ వారు ఎవరెవరిని కలుస్తున్నారో వారందరినీ ముందే హెచ్చరిస్తూ మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి కదలికలను ముందే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను కలుస్తున్నారు. అన్న పక్కా సమాచారంతో వారందరినీ కూడా ముందే కలిసి కోట్ల సంచులు గుమ్మరిస్తూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను, నాయకులను, మండల స్థాయి నాయకులను, గ్రామస్థాయి నాయకులను, ప్రలోభాలకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను టాంపింగ్ చేస్తూ బెదిరించినప్పటికి అచ్చంపేట నియోజవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఓడించడం జరిగింది. వాట్సాప్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి డాక్టర్ వంశీకృష్ణ నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్ళు ఆనాడు వ్యవహరించడం జరిగిందని. అచ్చంపేట నియోజవర్గంలో ఆనాడు ఎన్నికలలో వారు ఎవరిని కలుస్తున్నారో పక్క సమాచారంతో వాళ్లు ముందస్తుగా వారి ఫోన్లన్నీ టాంపింగ్ చేసిన వారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, హరీష్ రావు, కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఈ ఫోన్ ట్యాంపింగ్ వ్యాహరంలో ఎవరైతే కీలక పాత్రధారులు సూత్రధారులు ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారికి కఠినంగా శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నారు.

## పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

### - తడి పొడి చెత్తను వేరుగా ఉంచాలి

### - హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్



తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి మే 28

స్వచ్ సర్వేక్షన్ 2024 కార్యక్రమంలో భాగంగా బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో పురపాలక సంఘ వార్డ్ ఆఫీసర్లకు తడి,పొడి మరియు హానికరమైన చెత్త గురించి అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరికీ ఇంటింటికి తడి చెత్త మరియు పొడి చెత్త బుట్టలు ఇవ్వడం జరిగింది. వార్డ్ ఆఫీసర్లు అందరూ తమరి వార్డులలోని ప్రతి ఇంటి యజమానికి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, చెత్త వేరు చేసే బాధ్యత ఇంటి యజమానులదేనని, అదేవిధంగా వాణిజ్య సముదాయాలు వెలుపడే చెత్తను వేరు చేసే బాధ్యత వాణిజ్య సముదాయాల యజమానులదే అని చెప్పడం జరిగింది ప్రతి ఇంటి యజమానికి వాణిజ్య సముదాయాల యజమానులు కు అవగాహన చేయాలని తెలియజేశారు. బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ ఫౌండర్ సుద్దాల ఉదయ్ చందర్, మరియు సభ్యులు ఎస్ నవీన్ పి సుమన్, వార్డ్ ఆఫీసర్ లందరికీ చెత్త విభజనపై అవగాహన కల్పిస్తూ తమరి వార్డులలో ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఏల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, బేసిల్ ఫౌండేషన్ తెలంగాణ ఫౌండర్ ఉదయ్, బృంద సభ్యులు వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పౌరసరఫరాల శాఖ బృందం



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28:**
బిక్కనూర్ మండలం జంగంపల్లి, కాచాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ బృందం మంగళవారం సందర్శించి అకాల వర్షాలతో వరి ధాన్యం నష్టపోయిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. బిబిపేట మండలం మాందాపూర్ , దోమకొండ మండలం అంబారిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించారు. రైతులను అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వివరాలను అరా తీశారు. రాజంపేట మండలం తలమడ్ల గ్రామాన్ని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ బృందం ప్రతినిధులు సందర్శించి అకాల వర్షాల వల్ల కలిగిన పంట నష్టం వివరాలను సేకరించారు. నష్టపోయిన పంట గింజలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, పౌరసరఫరాల శాఖ ఇంచార్జ్ మేనేజర్ నిత్యానందం, అధికారులు పాల్గొన్నారు.

## దుబ్బాక లో ఘనంగా తారకరామారావు 101 జయంతి వేడుకలు



**దుబ్బాక:మే28,(తెలంగాణ కెరటం)**
విశ్వవిఖ్యాత నటసార్వభౌమా క్రీస్తుశేషులు "డాక్టర్ పద్మశ్రీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు నందమూరి తారకరామారావు 101 జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ని టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపాటనికి పూలమాల వేసి ఘన నివాళులి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 మాసాల్లో అధికారంలోకి వచ్చి నిరుపేదలకు,కుడూ,గుడ్డా , నీడా, కోసం ప్రజల పక్షన నిలిచి ప్రజల సమస్యలు తీర్చిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారకరామారావు అని గుర్తు చేశారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగు రాష్ట్రా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆరాధ్య దైవుడుగా నిలిచిన వ్యక్తి మహనీయులు నందమూరి తారకరామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు అధికార ప్రతినిధి అకుల రాములు, దుబ్బాక మున్సిపల్ టిడిపి అద్యక్షులు ర్యాకం రవీందర్, దుబ్బాక మండల పార్టీ అద్యక్షులు రాగుల శంకర్ గౌడ్, పెంబర్తి భాస్కర్, జిడిపల్లి లింగం, పంజా నగేష్ ,దుబ్బాక మున్సిపల్ సహాయ కార్యనిర్వాదికారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 108 హనుమాన్ చాలీసా పారాయణం



**తెలంగాణ కెరటం, మే 28, మందమర్రి**
మందమరి పట్టణంలోని పాల చెట్టు సమీపంలో గల పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో108 హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథులుగా శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ ప్రవాచకులు శ్రీనివాసులు శ్రీరామ పాదుకలు తీసుకొని రాగా వాటికి పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా 108 పారాయణం పట్టించడం ప్రారంభించారు. హనుమాన్ మాల దీక్ష తీసుకున్న భక్తులువారి కుటుంబ సభ్యులు 300 వరకు హాజరై భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పట్టించగా ఆలయ ప్రగానం పండగ వాతావరణాన్ని సంతరించుకుందని అన్నారు.హనుమాన్ చాలీసా వింటే సమస్త పీడలు,భయాలు తొలగి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని తెలిపారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘాటును సందర్శించి నివాళులర్పించిన ముంజ వెంకట రాజ్యం గౌడ్

**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి మే 28**
ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా హైదరాబాదులో ఉన్న ఎన్టీఆర్ ఘాటను సందర్శించి నివాళులర్పించిన ముంజ వెంకటరాజ్యం గౌడ్ బీఎస్సీ బీఈడీ రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం గ్రా ముప్పారం మండలం ధర్మసాగర్ స్టేషన్ ఘన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం వరంగల్ పార్లమెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్స్ గ్రహీత టిడిపి రాష్ట్ర అనుబంధ సంస్థ అధ్యక్షులు తెలుగునాడు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తెలంగాణ, అనంతరం మాట్లాడుతూ నభూతో నా భవిష్యత్తు స్వర్గీయ నందమూరి తారక రామారావు లాంటి వ్యక్తి పుట్టి పుట్టలేదు 60 ఏళ్ల క్రితం సినిమా రంగంలో మకుటం లేని మహా నాయకుడు భారత చలనచిత్ర రంగంలో ఎదురులేని మనిషి దశావతార్ల పాత్రలు పూర్తి చేసిన వ్యక్తి షష్టిపూర్తి సమయంలో మరొక అవతారం ఎత్తాలని ప్రజా సేవ చేయాలని సినిమా రంగాన్ని వదిలి తేదీ 29 03 1982 ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదరాబాదులో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని ముగ్గురు గాంధీ సుభాష్ చంద్రబోస్ డాక్టర్ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అషాయలకోసం తెలుగుదేశం పార్టీ అని నామ కరుణ చేసి స్థాపించారు. స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారం చేపట్టిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అధికారం చేపట్టిన అనంతరం సామాన్యునికి సంస్కరణలూ అందాలనే ఉద్దేశంతో కూడు గుడ్డ నీడ అనేక సంస్కరణలకు పునాది వేసిన వ్యక్తి పట్వారీ వ్యవస్థ రద్దు మండలిక వ్యవస్థ ఏర్పాటు ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కార్మిక కర్షక మహిళలకు ఎస్సీ ఎస్టీ బీసీ యువత మైనార్టీ ఉపాధ్యాయ మేధావి వాణిజ్య విద్యార్థి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు




అనేక వర్గాలను ప్రోత్సహించిన వ్యక్తి ఎన్టీఆర్ బీసీలకు మహిళలకు రిజర్వేషన్ స్థానిక సంస్థలో రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి ఆ ఘనత ఎన్టీఆర్కు దక్కింది దీని పర్యవసానమే భారత దేశం మొత్తం 73 , 74 రాజ్యాంగ సవరణ కూడా ఎన్టీఆర్ పుణ్యమే సూర్యచంద్రలు ఉన్నంతవరకు ఎన్టీఆర్ జీవించి ఉంటారని ఈటీవల జరిగిన ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ లోక్సభ ఎన్నికలలో టిడిపి, బిజెపి జనసేన కూటమికి 150 మంది ఎమ్మెల్యే అభర్తులు గెలుస్తారని 22 మంది లోక్సభ సభ్యులు గెలుస్తారని జూన్ 9 2024 నాడు అమరావతిలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వము ఎన్టీరామారావుకి భారతరత్న రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం ఉద్యోగి వైకుంఠం పాల్గొన్నారు.

## ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం పకడ్బందీగా పూర్తి ఏర్పాట్లు చేయాలి

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28:**
పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి ఆయా పార్లమెంటు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా చేపట్టాల్సిన చర్యల గురించి సీఈఓ సూచనలు చేశారు. మలి విడత ర్యాండమైజేషన్ జరిపి, ఆ జాబితాను అనుసరిస్తూ కౌంటింగ్ సిబ్బందిని కేటాయించాలని అన్నారు. కౌంటింగ్ రోజున ఉదయం 6 గంటల వరకు అందరూ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకునేలా చూడాలని, ఈ మేరకు అభ్యర్థులు, వారి తరఫున హాజరయ్యే ఏజెంట్లకు కూడా సమాచారం అందించాలని సూచించారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, మొదటగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ప్రారంభించాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు కోసం అవసరమైన అన్ని సదుపాయాలు కౌంటింగ్ సెంటర్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని, జనరేటర్ ను సైతం అందుబాటులో ఉంచాలని సూచించారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల పరిశీలకులు మినహా ఇతరులు ఎవరూ కౌంటింగ్ కేంద్రం లోనికి సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, అవసరమైన పక్షంలో రీకౌంటింగ్ నిర్వహణ గురించి సిబ్బందికి శిక్షణ తరగతుల సందర్భంగా స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా, సాఫీగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఓట్ల లెక్కింపునకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు పంపించాలని, రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించే సమయంలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. సీ.సీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు జరగాలని, కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. తుది ఫలితాల వెల్లడి తరువాత కౌంటింగ్ సెంటర్ వద్ద పక్కాగా ఆంక్షలు అమలయ్యేలా చూడాలని, పూర్తి స్థాయిలో నిబంధనలకు లోబడి సంబరాలు నిర్వహించుకునేందుకు మాత్రమే అనుమతించాలని అన్నారు. ఎలాంటి అనుమానాలు, వివాదాలు, గందరగోళానికి తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో రఘునాథరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర డిజిపి రవి గుప్తా, హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మే 28):**
గత ప్రభుత్వ హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు మరియు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతోఫోన్ ట్యాపింగ్ చేయడం జరిగిందిని,కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు సహకారంతో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఫోన్ టాపింగ్ చేపించాడని ఫోన్ టాపింగ్ కు పాల్పడిన కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు, గువ్వల బాలరాజు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీమంగళవారం రాష్ట్ర డిజిపి రవి గుప్తాకు మరియు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని మీడియా ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూఅచ్చంపేట నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎలాగైనా మూడోసారి గెలవాలనే అక్కసుతో నా ఫోన్ను ముఖ్య అనుచరుల ఫోన్లను కూడా గువ్వల బాలరాజు ట్యా పి%శీ%గ్ చేపించాడని,అతని పై దేశద్రోహం ఇతరుల స్వేచ్ఛ హక్కులను భంగం కలిగించిన అతనిపైన తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని,ఎస్ఐబి మాజీ చీఫ్



ప్రభాకర్ రావు , మాజీ డిసిపి రాధా కిషన్ రావు మరియు ప్రణీత్రావు భుజంగరావు కు ఇచ్చినటువంటి స్టేట్మెంట్లలో స్పష్టంగా గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని వారి ఇచ్చిన వాంగ్మూలంలో తెలియజేయడం జరిగిందని అన్నారు.ఇంత పెద్ద ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు తో పాటు బిఆర్ఎస్ పెద్దలు గువ్వల బాలరాజు పైన చట్టపైన చర్యలు తీసుకోవాలని ఈరోజు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.

## గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: డీఈఓ జనార్దన్ రావు

### పాఠశాలలో జరుగుతున్న పనుల పరిశీలన



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 28**
ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని కరీంనగర్ విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కరీంనగర్ జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 2024 -2025 విద్య సంవత్సరానికి సంబంధించిన అన్ని పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యూకల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పావని, తిరుపతి,ఎంపీపీఎస్ ఇప్పలపల్లి ఉపాధ్యాయులు గంప చంద్రశేఖర్, బొమ్మనపల్లి ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వనపర్తి కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దివంగత నేత సురవరం ప్రతాపరెడ్డి 128 జయంతి వేడుకలు



**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి.....**
వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వరంలో ఘనంగా జరిగింది. సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ రాష్ట్ర రచయితగా నాంది పలకడం ఎంతో సంతోషకరమైన దాయకమైనది. గోల్కొండ దినపత్రిక వ్యవస్థాపకులు గా ప్రాంతానికి ఆయన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు సేవలు అందించారు చిత్రపటానికి వనపర్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అక్క కుల సతీష్. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య. కౌన్సిలర్ చీర్లసత్యం సాగర్. నాయకులు కృష్ణ బాబు. నందిమల్ల శ్యామ్. నందిమల్ల చంద్రమౌళి. వనపర్తి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సెల్ కన్వీనర్ డి. వెంకటేష్. బీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెం. కొండ రాజా సింహారెడ్డి. రమేష్. ఏకేఆర్ గౌడ్. ప్రసాద్. రవి ప్రసాద్. రాజు. షకీల్. చుక్క రాజు. డాక్టర్ ఎం. ఏ. లతీఫ్. మహమూద్. లతీఫ్. అస్లాం. కోరటి నరేష్. ఆదిత్య ప్రసాద్. తదితరులు ఉన్నారు.........

## లాభాలవాటా జూన్ నెలలోనే చెల్లించాలి హెచ్ ఎం ఎస్ . డిమాండ్




**తెలంగాణ కెరటం, మే 28, మందమర్రి**
మందమర్రి ఏరియా హెచ్ ఎం ఎస్ . వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాభాలవాటా గతప్రభుత్వం రాజకీయ లబ్దికోసం సెప్టెంబరు, అక్టోబరు నెలలో ఓట్లకోసం ఇవ్వడం జరిగిందని కానీ మార్చ్ నెలతోనే ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది ఏప్రిల్, మే నెలలలో ఆడిటింగ్ చేసి ప్రతీ సంవత్సరం జూన్ నెలలోనే లాభాలవాటా ఇవ్వాలి.తద్వారా కార్మికుల పిల్లలు స్కూల్ , కాలేజ్ లలో ఫీజులభారం పడకుండా కార్మికులకు దోహదం కలుగుతుందని హెచ్ ఎం ఎస్ నాయకులు తెలిపారు.కార్మికుల నుండి ఐ.టి. డబ్బులను ముందే ఎలా తీసుకుంటున్నారో అదేవిధంగా యాజమాన్యం లాభాలవాటాను జూన్ నెలలోనే ఇవ్వాలని హెచ్ ఎం ఎస్ . డిమాండ్ చేస్తుంది.మంచి మనసున్న మన. సి అండ్ ఎం.డి. బలరాం నాయక్ ఎలక్షన్ ముగింపుదశ తర్వాత ముఖ్యమంత్రి ని కలిసి సింగరేణి లాభాల ఆడిటింగ్ వివరాలు తెలుపనున్న దృష్ట్యా వివరాలతో పాటు లాభాలవాటాను కూడా జూన్ నెలలోనే ఇప్పించాలని వారిని హెచ్ ఎం ఎస్ . యూనియన్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా హెచ్ ఎం ఎస్ . వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ , కేంద్రనాయకులు వెల్దో సుదర్శన్ , ఎర్ర శ్రీనివాసరెడ్డి ఏరియా నాయకులు చొప్పరి రామస్వామి , అశోక్ కుమార్ , బిరుదుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధలైన పిల్లలను పరామర్శించిన ప్రవీణ్ కుమార్



**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : మే 28**
కౌటాల మండల పార్డి గ్రామానికి చెందిన మడావి దివాకర్ (36)కు 2010లో దహేగాం మండలానికి చెందిన భారతితో వివాహమైంది. వీరికి అజిత్కుమార్, విజయ్ కుమార్ లు సంతానం. అజిత్ వయసు ఏడాదిన్నర, విజయ్ కుమార్ వయసు 10 నెలలు ఉన్నప్పుడు 2013లో భారతి అనారోగ్యంతో చనిపోయింది. దీంతో దివాకర్ తన తల్లి దండ్రుల సహకారంతో ఇద్దరు కొడుకులను చూసుకున్నాడు. పిల్లల బాగోగుల కోసం ఏడాది కిందట మహారాష్ట్రలో వీరూర్ కి చెందిన శారదను పెళ్లి చేసు కున్నాడు. ఆమెకు ఈ ఏడాది మార్చిలో మగశిశువు పుట్టాడు. శిశువు పుట్టిన అయిదు రోజులకే శారద అనారోగ్యంతో హాస్పిటల్లో చేరి మార్చి 15న చనిపోయింది. ఈ బాధ నుంచి బయట పడేలోగానే దివాకర్ అనారోగ్యానికి గురయ్యాడు. హాస్పిటల్లో వైద్యం పొందుతూ రెండు రోజుల కింద కన్నుమూశాడు. దీంతో 12 ఏండ్ల అజిత్, 11 ఏండ్ల విజయ్, రెండు నెలల శివకుమార్ అనాథలయ్యారు. ప్రస్తుతం వీరు వృద్ధులైన నానమ్మ, తాత వద్ద ఉంటున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్డి గ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను ఆనాదలైన పిల్లలను పరామర్శించారు. వాళ్లకు అన్ని విధలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పిల్లలను మంచి అనాధ ఆశ్రమంలో చేర్పించి వారి బాధలు చూసుకుంటానని మాటిచారు. దీనికి కుటుంబ సభ్యులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామక్కపేట గ్రామంలో 1998-99తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దుబ్బాక:మే28,(తెలంగాణ కెరటం)

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో 1998-99,10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 98-99 ఎస్సేస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ గురువులు హెడ్ మాస్టర్ మద్ది మల్లేశం సార్, శ్రీనివాస్ సార్ నక్క పర్శారములు సార్, నరేందర్ సార్,గలయ్య సార్,రంగయ్య సార్,డి శ్రీనివాస్ సార్, ఎస్ ఎన్ చారి,అప్పటి అటెండర్ నాంపల్లి లు హాజరయ్యారు.గురువులను ఆహ్వానించి జ్ఞాపికగా మెమోంటో లను అందించి వారికి శాలువలతో సన్మానించి పూర్వ విద్యార్థులు అందరూ గురువులకు పాదాభివందనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల లో చదువుతున్నప్పటి రోజులల్లోని జ్ఞాపకాలను గుర్తుకొస్తున్నాయనిస్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో (సిల్వర్ జూబ్లీ)25 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం వద్ద ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నామని వేర్వేరు ప్రాంతాలు, రంగాల్లో స్థిరపడిన వారంతా ఓచోట చేరి ఆనందంగా గడిపామని. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1998-99 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ నాయకులు





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 28

వారణాసి లోక్ సభ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగి నియోజకవర్గం వికారాబాద్ జిల్లా మిట్ట పరమేశ్వర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి %ఆ% విక్రం రెడ్డి మాజీ రైల్వే బోర్డు నెంబర్ ఉమ , మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి తిరుపతిరెడ్డి (ఎక్స్ ఆర్మీ ) మహ్మదాబాద్ మండల్ మరియు రాష్ట్ర నాయకులు మరియు సీనియర్ నాయకులు తెలంగాణ బిజెపి నాయకులు ప్రచారంలో పాల్గొనడము జరిగింది...

## ఏబీవీపీ ఆధ్వర్యంలోవీర సావర్కర్ జయంతి వేడుకలు




తెలంగాణ కెరటం ఉత్సవాలు ప్రతినిధి మే 28

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో వినాయక్ దామోదర్ సావర్కర్ 141వ జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి రాకేష్ వీర సావర్కర్ చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఆయన పేరులోనే స్వాతంత్రం వారి జీవితమే స్వాతంత్ర పోరాటం అని భరతమాత ముద్దుబిడ్డ దేశం కోసం 25 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని మధన్ లాల్ టింగ్ర, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ లాంటి ఎందరో గొప్ప గొప్ప దేశభక్తులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడని వారి రచనలతో కవితలతో ప్రసంగాల ద్వారా ప్రతి ఒక్కరిలో దేశభక్తిని రగిలించిన వీరుడని అన్నారునేటి యువతకు స్వాతంత్ర వీర సావర్కర్ గారు మార్గదర్శకంగా నిలిచారని సావర్కర్ పటిమాస్ఫూర్తితో యువత మొత్తం వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రాజేష్, చరణ్, నగర కన్వీనర్ సంతోష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాల గురించి పోలీస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ

### - నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి

### - ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్






తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి

జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి %ఔ=ఖ-ాఎాా ాచీ చీజుఔ జ=×వీ×చీూాా ాూఔా (చీజూ%) మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం 2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి. ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా వివరించారు. వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇట్టి శిక్షణ గంగ్రతి మోహన్ డిఎస్పీ ఫంక్షన్ వర్టికల్స్ నేత్రత్వంలో సీఐ డి.సి.ఆర్.బి సత్యనారాయణ ఉపేందర్ సీఐ డోర్నకల్, ఎస్.ఐ రమాదేవి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ %ూూ% చేతన్ పండరే, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు సీఐ దేవేందర్ పాల్గొన్నారు.

## పాలమూరు సాహితి ఆధ్వర్యంలో లి128వ జయంతి సందర్బంగా బహుముఖ సురవరం ప్రతాపరెడ్డి పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిధిగా పాల్గొన్నలిడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

### - మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన జిల్లెల చిన్నారెడ్డి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి....

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వైతాళికుడు, బహుముఖ ప్రజ్ఞశాలి సురవరం ప్రతాపరెడ్డి పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లెల చిన్నారెడ్డి చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి తొలి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. తొలి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా కావాల్సింది కాలేకపోయారు.రెడ్డి హాస్టల్ కు ఎన్నో నిర్వహణ భాద్యతలు నిర్వహించారు. 10 సంవత్సరాలు సెక్రటరి గా పని చేశారు. తెలుగు యూనివర్సిటీ కి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని పాలమూరు సాహితి ఆధ్వర్యంలో నాకు తీర్మానం చేసి ఇపుడు ఇచ్చారు, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జరిగే విధంగా ప్రయత్నం చేస్తాం అని తెలిపారు.లిఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, సభాధ్యక్షులు మనోహర్ రెడ్డి, పుస్తక సంపాదకులు గంట జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ యువనాయకులు మిథున్ రెడ్డి, ఏనుగు నరసింహ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, గడ్డం వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస నీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలి

### -రామక్కపేట బాల వికాస కేంద్రంకు నూతన అధ్యక్షులుగా బీరం దుర్గయ్య




దుబ్బాక:మే28,(తెలంగాణ కెరటం)

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో బాల వికాస కమిటీ ఆధ్వర్యంలో బాల వికాస కేంద్రమ్ మూడో వార్షికోత్సవ వేడుకలను గ్రామ ప్రజల తో కలిసి నిర్వహించడం జరిగింది. అనంతరం బాల వికాస నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు గా బీరం దుర్గయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా పొన్నాల శ్రీకాంత్ ను, కోశాధికారిగా బరిగే నవీన్, బరిగే భాను ప్రధాన కార్యదర్శి గా, అలుమల రాజాం సలహా దారులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల వికాస నీటి శుద్ధికరణ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. నీటిని వాడుకొని వారికీ వాడుకొనేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పాత కమిటీ నూతన కమిటీల సభ్యులను శాలువాతో సన్మానం చేశారు.

## వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం పలికి సత్కరించిన యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం




తెలంగాణ కెరటం, మే 28, మందమర్రి

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం ఘన స్వాగతం పలికారు. పది రోజులపాటు విదేశీ పర్యటన ముగించుకొని మంగళవారం హైదరాబాదుకు వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం ఘన స్వాగతం పలికామని హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లి ఎమ్మెల్యే ను సత్కరించారు. శాలువా కప్పి పూల గుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బండి సదానంద మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా తమ ఎమ్మెల్యే కార్యచరణతో పనిచేస్తున్నారని తెలిపారు. చెన్నూరులో రైతు సంక్షేమం కోసం పక్కా ప్రణాళికలతో పని చేస్తున్నాడని చెప్పారు. ఇటీవల అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి తగువిధంగా చేయూత అందించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నాడు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట పట్టణంలో అనుమతి లేకుండా భౌల అంతస్తుల నిర్మాణం

### - ఫస్ట్ ఫ్లోర్ వరకే మున్సిపాలిటీ అనుమతులు ఉన్న కానీ ఐదు అంతస్తులు నిర్మించడం జరుగుతుంది.దీంతో మున్సిపాలిటీ కి ఆర్థిక నష్టం కలుగుతుంది

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 28:

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో ఫస్ట్ ఫ్లోర్ వరకు మాత్రమే



మున్సిపల్ అధికారులు అనుమతి ఉంది. కానీ రామాయంపేట పట్టణంలో ఐదు అంతస్తులు భవనాలు నిర్మించడం జరుగుతుందని కొందరు పట్టణ ప్రజల ఆరోపించారు. అడ్డు అదుపు లేకుండా బౌల అంతస్తులు కడుతున్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అంటున్నారు. ఐదు అంతస్తులు నిర్మించడం ఎంతవరకు సమంజసం అని మున్సిపాలిటీ పర్మిషన్ లేనిది ఇంత పెద్ద బంగ్లాలు నిర్మించడం వల్ల మున్సిపాలిటీకి తీరని ఆర్థిక నష్టం వాటిల్లుతుందని అంటున్నారు. ఈ విషయంలో రామయంపేట మున్సిపాలిటీ కమిషనర్ దేవేందర్ ను ఎవరన్నా అడగగా గతంలో తాను ఇక్కడ బదిలీపై భవనాలు నిర్మించాలని వారికి నోటీసులు పంపిస్తామని అన్నారు. నేడు 5 అంతస్తులు నిర్మించే వారిని కట్టడి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే చేస్తే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా ఐదు అంతస్తులు భవనాలు నిర్మించరాదని కేవలం రెండంతస్తుల మాత్రమే అనుమతి ఉన్నందున అక్కడికే ఆపివేయాలన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్సై వి.గంగరాజు





దుబ్బాక:మే28,(తెలంగాణ కెరటం)

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎస్సై వి.గంగరాజు స్పష్టం చేశారు. దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద మంగళవారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గంగరాజు మాట్లాడుతూ,సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలపవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే అత్యాశకు ఆశపడి ఎంతోమంది లక్షలాది రూపాయలను పోగొట్టుకున్నారని చెప్పారు. అత్యాశకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని పేర్కొన్నారు.

## అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### - రెండు నెలల బాబుకి ప్రభుత్వానికి అప్పగిస్తాము

### - అర్హులైన ఇద్దరికీ స్పాన్సర్షిప్ పతకం కిందా ప్రతి నెల 4000 ఇప్పిస్తాం



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : మే 28

కౌటాల (పారిడి) "పాపం పసివాళ్ళు " అనే వెలుగు కథనం పై స్పందించిన జిల్లా అధికారులు, మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎ. భాస్కర్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన కుటుంబాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ సందర్శించి,పిల్లల యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని,వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాథలుగా మారిన మాడవి అజిత్ కుమార్(12), మాడవి.విజయ్ కుమార్ (8),మాడవి.శివ కుమార్ లను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ దృష్టి కి నివేధిస్తామని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 4000/ రూపాయల చొప్పున స్పాన్సర్షిప్ పథకం కింద అందించి,చదుకునేందుకు అర్హులైన ఇద్దరు బాలలను గురుకుల పాఠశాలలో ప్రవేశం కలిపిస్తామని తెలిపారు. రెండు నెలలు ఉన్న బాబు శివకుమార్ ను ప్రభుత్వానికి అప్పగిస్తే ఆదిలాబాద్ లోని శిశు గృహకి తరలించి న్యాయ బద్ధంగా దత్తత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ యం. శ్రీనివాస్, సోషల్ వర్కర్స్ డో%శీ%గ్రి ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**

జఫ్ఫర్గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామ సీనియర్ మహిళా నాయకురాలు బైరి రమ భర్త బైరి యాదగిరి అనారోగ్యం తో మరణిస్తే వారి బౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి అనంతరం అదే గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న బైరి చంద్రమౌళి,బైరి ఎల్లయ్య,గంగాదరి కోమల ను పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ సాయి సిద్ధార్థ నగర్ లో భారీ చోరీ



**జవహర్ నగర్, మే 28 (తెలంగాణ కెరటం)**

దమ్మాయిగూడ లోని సాయి సిద్ధార్థ నగర్ లో నివాసం ఉంటున్న రవీందర్ నిన్న ఊరి నుండి తిరిగి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు, బీరువా పగలగొట్టి 30 తులాల బంగారం 500 గ్రాముల వెండి, 6 లక్షల నగదును చోరీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. వెంటనే జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగరాజుకు వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిద్ధార్థ్ నగర్ లో వ్యక్తి అదృశ్యం

**జవహర్ నగర్, మే 28 (తెలంగాణ కెరటం)**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. జవహర్ నగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, దమ్మాయిగూడ, సిద్ధార్థ నగర్ లో నివాసముంటున్న సుసాన్ స్తానిస్లాస్ (58) అనే వ్యక్తి, అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడని, ఈనెల 22వ తారీకు నుండి కనబడడం లేదని, చుట్టుపక్కల వెతికినప్పటికి ఫలితం లేక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రికి ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గుట్కా నిషేధం పై ఉక్కు పాదం మోపిన దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే28):** వికారాబాద్ జిల్లా: కొడంగల్ నియోజకవర్గందౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లాబాద్ గ్రామంలో ఓ కిరణ షాప్ పై పోలీసులదాడి... నిషేధిత గుట్కా 1265 పాకిట్లు, 4120 రూపాయల విలువగల గుట్కాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీ శైలం యాదవ్ తెలిపారు.

## నాసిక్‌లో ఉద్రిక్తత ఎఐఎంఐఎం నేత అబ్దుల్ పై కాల్పులు...!

**నాసిక్ (మహారాష్ట్ర) :** మాలేగావ్ మాజీ మేయర్, ఎఐఎంఐఎం నేత అబ్దుల్ మాలిక్ మహమ్మద్ యూనిస్‌పై సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. దీంతో నగరంలో ఉద్రిక్తత నెలకొంది. నాసిక్ పోలీసుల వివరాల మేరకు %ొ% నగరంలో వేసవి ఉక్కపోతకు స్థానికులు అర్ధరాత్రి కూడా మెలకువగానే ఉండటం ఇక్కడ పరిపాటి. మహారాష్ట్ర ఎంఐఎం శాఖలో అబ్దుల్ ప్రముఖ నాయకుడుగా ఉన్నారు. ఈరోజు తెల్లవారుజామున ఒంటిగంట 20 నిముషాల సమయంలో ఓల్డ్ ఆగ్ర రోడ్డులోని ఒక రెస్టారెంట్ ఎదుట అబ్దుల్ కూర్చొని ఉండగా దుండగులు అతడిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో మూడు తూటాలు అబ్దుల్‌ను తాకాయి.

# హత్యాయత్నం కేసులో అన్నదమ్ముల అరెస్ట్





**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**

భూమి కాజేయాలని ఉద్దేశంతో అత్యాయత్నం చేసిన కేసులో ఇద్దరి నిందితులను అరెస్టు చేసిన సిద్దిపేట వన్ టౌన్ పోలీసులులి నిందితుల వివరాలు1 ఆలకుంట అశోక్ తండ్రి నర్సింలు, వయస్సు 38 సంవత్సరాలు డిప్యూటీ తహసిల్దార్ ఆర్డీవో ఆఫీస్ సిద్దిపేట 2 ఆలకుంట మహేందర్ తండ్రి నర్సింలు, వయస్సు 36 సంవత్సరాలు పై ఇరువురి నివాసం వడ్డెర కాలనీ సిద్దిపేట పట్టణం సిద్దిపేట ఏసీపి జి. మధు, కేసు వివరాలు తెలియపరుస్తూతేదీ: 24-05-2024 నాడు నసీం ఖాన్ కరీంనగర్ అతను సిద్దిపేట పట్టణం వడ్డెర కాలనీ సమీపంలో వారి అత్తమ్మ భూమిలో అక్రమ నిర్మాణం జరుగుతున్నదని తను తన తమ్ముడు అతీఫ్ కలసి వచ్చి భూమి దగ్గరికి వెళ్లి చూస్తున్న క్రమంలో పై నేరస్తులు ఇద్దరు కలిసి నానా బూతు మాటలు తిట్టుచూ కొట్టి క్రింద పడవేసి బండరాళ్లతో తలపై కొట్టి చంపే ప్రయత్నం చేసినారని మరియు ఇన్నోవా కార్లో అశోక తమ్ముడు మహేందర్ కొంతమంది వ్యక్తులను తీసుకొని వచ్చి కత్తితో చంపే ప్రయత్నం చేసి భయభ్రాంతులకు గురిచేసి దాడి చేసినారని ఫిర్యాది దరఖాస్తు ఇవ్వగా సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది.కేసు పరిశోధనలో భాగంగా పట్టణానికి చెందిన సలీం అనే వ్యక్తి సర్వేనెంబర్ 1465 లో పై నిందితుల బంధువులైన బోదాసు భోజీకి భూమి అమ్మిన డాక్యుమెంట్ ఉన్నదని ఆలకుంట మహేందర్ భోజీ కూతుర్లు అయిన బోదాసు రాధా, బోదాసు సంధ్య, బోదాసు సింధు, బోదాసు శివ చైతన్య లకు భూమి ఉన్నదని మాయ మాటలు చెప్పి ఫిర్యాది బంధువుల వద్ద నుండి భూమి కాజేయాలని ఉద్దేశ్యంతో ఆలకుంట అశోక్ తన భార్య ఆలకుంట కవిత, (బిఆర్ఎస్ కౌన్సిలర్) పేరు మీద డాక్యుమెంట్స్ 3455/2024 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అట్టి డాక్యుమెంట్లు చూపించి మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ఇంటి నిర్మాణం కోసం బోరు వేసుకుని కరెంటు తీసుకొని కరెంట్ పోలుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఇంటి పనులు మొదలు పెట్టినారు. కరీంనగర్ కు చెందిన అతీఫ్, నసీంఖాన్, భూమి వద్దకు వచ్చి ఇది మా బంధువులది అమీనా సుల్తానాకు చెందిన భూమి ఇక్కడ పనులు ఆపమని చెప్పగా పై నిందితులిద్దరూ ఏం చేసుకుంటారో చేసుకో అని నానా బూతు మాటలు తిట్టుచూ పై నిందితులిద్దరూ కలసి అతిఫ్, నసీంఖాన్ ను చంపాలనే ఉద్దేశంతో నానా బూతు మాటలు చెప్పి కొట్టి కింద పడవేసి రాళ్లతో కొట్టి చంపే ప్రయత్నం చేసినారు తరువాత ఆలకుంట మహేందర్ ఇనోవా కార్ లో కత్తి తీసుకొని వచ్చి బందరాయి మరియు కత్తితో దాడి చేసే ప్రయత్నం చేసినారు ఇరువురు నిందితులు అక్కడనుండి పారిపోయినారు. ఆలకుంట మహేందర్ వద్ద నుండి కత్తి స్వాధీనం చేసుకొని ఇద్దరి నిందితులను వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ బాబు, అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు. ఆలకుంట మహేందర్ పై పోలీస్ స్టేషన్ లో ఇప్పటివరకు 7 కేసులు నమోదయ్యాయని అతనిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు. అన్యాయంగా ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూమి ఆస్తులు కాజేయాలని చూస్తే ఊరుకోమని చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆలకుంట మహేందర్ గత కొంతకాలము నుండి సిద్దిపేట పట్టణంలో పలు భూకబ్జాలకు పాల్పడ్డాడని తెలిసినదని వాటిపైన కూడా విచారణ జరుగుతుందని పూర్తి వివరాలు త్వరలో తెలియపరుస్తా%శీ% అని ఏసిపి మధు తెలిపారు.

# గుండె పోటు తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి సంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్

**ెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్ బి వి విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఆదివారము రోజున గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ %ఖ%.ఆనంద్ %ఎజ అశీ% 1918 కుటుంబానికి ఈరోజు వనపర్తి పట్టణం లో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపిఎస్ నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు.పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్న మాల ను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు.పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, డీ సీ ఆర్.బి డిఎస్పి శ్రీ కృష్ణ కిషోర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య మరియు జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ కాని పర్సనల్ రెస్పాన్సిబిలిటీగా, పర్సనల్ ఎజెండాగా నడుస్తోంది

- కామ్ కే వాస్తే కాదు.. నామ్ కే వాస్తే ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలవి హైడ్ అండ్ సీక్ గేమ్
- కప్పం తరలించేదుకే రేవంత్ ఢిల్లీ పర్యటనలు
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్




**హైదరాబాద్ :మే** రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీగా వ్యవహరించాలి. కాని పర్సనల్ రెస్పాన్సిబిలిటీగా, పర్సనల్ ఎజెండాగా నడుస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కొత్త నిర్వచనమిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, మొన్నటివరకు జరిగిన కేబినెట్ సమావేశం వరకు తీరుతెన్నులు పరిశీలిస్తే ఎవరికి వారే యమునా తీరే అనే మాదిరిగా ఉందని దుయ్యబట్టారు. ఒక్కొక్క మంత్రి వద్ద రెండు నుంచి నాలుగు వరకు కీలక శాఖలు ఉన్నాయని.. ప్రతిరోజు ప్రతి శాఖకు సంబంధించిన ఒక్కొక్క అంశంలో లొసుగులు వెలుగులోకి వస్తున్నాయన్నారు.. రాష్ట్ర మంత్రులు శాఖాపరమైన సమీక్షలే నిర్వహించడం లేదంటూ ఆరోపించారు. పరిశ్రమలు, ఐటీ శాఖకు సంబంధించిన విషయంలో చిన్నతరహా, సూక్ష్మ పరిశ్రమలకు వేలకోట్ల రూపాయల సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా దాటవేస్తోందని ప్రభాకర్ మండిపడ్డారు. ఐటీ శాఖకు సంబంధించి కొత్త పరిశ్రమలు దేవుడెరుగు.. ఉన్న పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఇచ్చే సబ్సిడీలతో పాటు రాష్ట్రం ప్రకటించే సబ్సిడీలు అమలు జరగడం లేదని ఫైరయ్యారు. గత నాలుగు రోజులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతలు నిర్వహించే సివిల్ సప్లై మంత్రిత్వ శాఖకు సంబంధించి.. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, సరఫరాలు, నిల్వలు, చర్యల్లో కుంభకోణాలు బయటకు వచ్చాయని నిప్పులు చెరిగారు. మరోవైపు ఇరిగేషన్ శాఖలోనూ కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో పాటు మేడిగడ్డ పరిస్థితి దయనీయంగా మారిందని.. నీటి సరఫరాలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. అటు, విద్యుత్ శాఖకు సంబంధించి అనేక విషయాలను లేవనెత్తారు. వ్యవసాయం, పరిశ్రమలు, వినియోదారులకు అసలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలేదని నిలదీశారు.కామ్ కే వాస్తే కాదు.. నామ్ కే వాస్తే ముఖ్యమంత్రి:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి గురించి ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మండిపడ్డారు. అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామ్ కే వాస్తే ముఖ్యమంత్రి అని.. కామ్ కే వాస్తే ముఖ్యమంత్రిగా దరిదాపుల్లో కానరావడం లేదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై, ప్రభుత్వ శాఖల్లో కరప్షన్ పై ముఖ్యమంత్రి నోరువిప్పడం లేదని, మరోవైపు సీఎం నిర్వహించే సమీక్షలకు సంబంధిత శాఖల మంత్రులే హాజరుకాలేని పరిస్థితి ఎదురైందని దుయ్యబట్టారు. ఎవరికివారే యమునాతీరే అన్నట్లుగా కేబినెట్ మీటింగులు జరుగుతున్నాయంటూ విమర్శించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విస్తృత కార్యాచరణ




ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈసీ అనుమతి ఇవ్వడంతో సీఎం రేవంత్ రెడ్డి అనుకున్న ప్లాన్ను పక్కాగా వర్కవుట్ చేస్తున్నారు.జూన్ 2తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని, రాష్ట్ర అధికార గీతంగా జయ జయహే తెలంగాణకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆలపించనున్నారు. ఈ గేయం ఉద్యమం సమయంలో విస్తృత ప్రాచుర్యం పొందింది. అందరిలోనూ స్ఫూర్తిని నింపింది. ప్రస్తుతం ఈ గేయం నిడివి సుమారు రెండు నిమిషాలకు కుదించడంతో పాటు కొన్ని మార్పులు చేస్తున్నట్లు సమాచారం.అలాగే సవరించిన అధికార చిహ్నం, తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ఆవిష్కరించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జూన్ 2న ఆవిష్కరించాలనే భావన ప్రభుత్వంలో ఉంది.రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్య అతిథిగా సోనియా గాంధీని ఆహ్వానించి సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఉద్యమకారులను సన్మానించనున్నారు. సన్మానం చేయాల్సిన ఉద్యమకారుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఆరు గ్యారంటీల్లో మరొకటి లేదా మరేదైనా కొత్త పథకం లేదా పాలసీని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రకటించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే టీఎస్ పేరును టీజీగా ప్రభుత్వం మార్చింది.అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన బోర్డులు, వెబ్సైట్లన్నీ పూర్తిగా మారుస్తోంది.జిల్లా, మండలం, పంచాయతీల్లోనూ అవతరణ వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోము: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** ఈ నెల ప్రారంభంలో బిజెపి తృణమూల్ కాంగ్రెస్‌ను అవినీతిపరులుగా, హిందువులకు వ్యతిరేకమైనదిగా చిత్రీకరిస్తూ కనీసం 4 దినపత్రికలలో ప్రకటనలు ప్రచురించింది.లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఎలాంటి ప్రకటనలను ప్రచురించకూడదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించిన కలకత్తా హైకోర్టు ఆదేశాలపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది.హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి న్యాయమూర్తులు జెకె. మహేశ్వరి, కెవి. విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ నిరాకరించింది. "ప్రాథమిక సాక్ష్యాధారాల (ప్రైమా ఫేసీ) దృష్ట్యా ప్రకటన అవమానకరమైనది" అని బెంచ్ పేర్కొంది.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రాజకీయ పార్టీలు, నాయకులు.

## సంతానోత్పత్తిపై ప్రభావం చూపే మైక్రోప్లాస్టిక్

**- ఒక గ్రామ్ కణజాలంలో 329.44 మైక్రోగ్రాముల మేర మైక్రోప్లాస్టిక్**

**పురుష సంతానోత్పత్తిపై ప్రభావం లి న్యూ మెక్సికో వర్సిటీ అధ్యయనం**



**హైదరాబాద్, మే** మైక్రోప్లాస్టిక్ కారణంగా పురుష సంతానోత్పత్తిపై ప్రభావం చూపే ప్రమాదమున్నదని పరిశోధకుడు జియోజంగ్ యూ పేర్కొన్నారు. పురుషుడి సంతానోత్పత్తికి కీలకమైన వృషణాల్లోనూ మైక్రోప్లాస్టిక్ రేణువులను గుర్తించినట్టు యూనివర్సిటీ ఆఫ్ న్యూ మెక్సికో పరిశోధకులు తెలిపారు. మగ కుక్కలు, పురుషులపై ఈ అధ్యయనం చేసినట్టు పేర్కొన్నారు. కుక్కలతో పోలిస్తే పురుషుల వృషణాల్లో మూడు రెట్లు ఎక్కువగా మైక్రోప్లాస్టిక్ ఉన్నట్టు గుర్తించామన్నారు. వృషణాల్లో 12 రకాల మైక్రోప్లాస్టిక్ రేణువులను కనుగొన్నామని.. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, బ్యాగ్స్ తయారీకి వాడే పాలీఇథైలీన్ (పీఈ), పాలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) కూడా ఇందులో ఉన్నట్టు వెల్లడించారు.ఒక్క వృషణాల్లోనే కాదు మనుషుల రక్తం, గుండె, ఆఖరికి గర్భిణుల మావిలో (పిండం) కూడా మైక్రోప్లాస్టిక్ అవశేషాలను కనుగొన్నట్టు పరిశోధకులు వెల్లడించారు. 62 మంది గర్భిణుల మావి నమూనాలను పరీక్షిస్తే.. ప్రతీ గ్రాము కణజాలంలో 6.5 నుంచి 790 మైక్రోగ్రాముల మేర మైక్రోప్లాస్టిక్ రేణువులను గుర్తించినట్టు వివరించారు.పురుషులలో 329.44 మైక్రోగ్రాములుకుక్కలలో 122.63 మైక్రోగ్రాములు ఉన్నట్లు గుర్తించారు.

# మోడీనీ 'పరమాత్మ పంపించాడట'!



దేవ్‌రియా (యుపి) : కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీపై మరొక సారి విరుచుకుపడ్డారు. పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీకి, ముఖేష్ అంబానీకి సాయం చేయడానికే ప్రధాని మోడీని ఆయన 'పరమాత్మ (భగవంతుడు)' పంపాడని రాహుల్ ఆక్షేపించారు. తనను 'భగవంతుడు పంపాడు' అని ప్రధాని మోడీ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యకు రాహుల్ అలా స్పందించారు. రాహుల్ గాంధీ యుపి దేవ్‌రియాలో ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, మోడీని భగవంతుడు రైతులు, కూలీలకు సేవ చేయడానికి పంపలేదని అన్నారు. 'ప్రతి ఒక్కరూ జీవసంబంధం ఉన్నవారు. కాని నరేంద్ర మోడీజీ జీవసంబంధం ఉన్నవారు కాదు. అంబానీ, అదానీలకు సాయం కోసం ఆయనను పరమాత్మ పంపాడు. కానీ పరమాత్మ ఆయనను రైతులు, కూలీలకు సాయం కోసం పంపలేదు' అని రాహుల్ గాంధీ అన్నారు. 'మోడీ వాలె పరమాత్మ' అని ప్రధాని మాట్లాడుతున్నారని రాహుల్ అన్నట్లు 'ఏఎన్ఐ' తెలిపింది. 'పరమాత్మ ఆయనను పంపినట్లయితే, ఆయన నిరుపేదలు, రైతులకు సాయం చేసి ఉండేవారు. యెహ్ కైసే పరమాత్మ హైఁ? యెహ్ నరేంద్ర మోడీజీ వాలె పరమాత్మ హైఁ. (ఈయన ఏ రకం భగవంతుడు? ఈయన పిఎం మోడీ భగవంతుడు)' అని రాహుల్ వ్యాఖ్యానించారు. తాను అగ్నిపథ్ పథకాన్ని చించివేసి చెత్తబుట్టలో పడవేస్తానని రాహుల్ ర్యాలీలో వాగ్దానం చేశారు. ఇండియా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్‌పై 50 శాతం పరిమితిని అంతం చేస్తుందని ఆయన చెప్పారు. ఇండియా కూటమి రాజ్యాంగాన్ని కాపాడుతుందని రాహుల్ స్పష్టం చేశారు.

## మళ్లీ నితీష్ మనసు మారవచ్చేమో!...


# తేజస్వి యాదవ్ వ్యంగ్యాస్త్రాలు



పాట్నా: తన మాజీ బాస్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మరోసారి రంగులు మార్చేందుకు ఆయన(నితీష్) సిద్ధపడతారని తేజస్వి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జూన్ 4 తర్వాత తన పార్టీని కాపాడుకునేందుకు, వెనుకబడిన తరగతుల రాజకీయాలను రక్షించుకునేందుకు మా అంకుల్(నితీష్) దేనికైనా తెగిస్తారు. ఆయన ఎటువంటి పెద్ద నిర్ణయమైనా తీసుకుంటారు అని ఎద్దేవా చేశారు. గత దశాబ్ద కాలంలో నితీష్ కుమార్ ఐదుసార్లు కూటములను మార్చారు. చివరిసారి ఎన్‌డిఏతో చేతులు కలిపిన తర్వాత ఇదే చివరిదని కూడా ఆయన చెప్పారు. ఒకసారి బిజెపి కూటమితో, మరోసారి ప్రతిపక్ష కూటమితో ఇలా పలుసార్లు అటుఇటు జతకట్టిన నితీష్ కుమార్ గెలుపు గుర్రాల వైపే ఉండడం పలువురిని ఆశ్చర్యపరుస్తోంది. ఈ ప్రస్తుత లోక్‌సభ ఎన్ని షయాన్నే తేజస్వి తన వ్యాఖ్యల ద్వారా వ్యక్తం చేశారు. కాగా..ప్రస్తుత లోకసభ ఎన్నికలలో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ఇండియా కూటమికి, ఎన్‌డిఏ కూటమికి మధ్య హోరాహోరీ పోరు జరుగుతోంది. గత సార్వత్రిక ఎన్నికలలో నితీష్ కుమార్‌కు చెందిన జెడియు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్‌జనశక్తి పార్టీ ఎన్‌డిఏ కూటమిలోనే ఉండి బీహార్‌లోని 40 స్థానాలలో ఒకటి మినహాయించి మిగిలిన స్థానాలన్నిటినీ కైవసం చేసుకున్నాయి. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు..

# మిజోరాంలో 10 మంది మృతి



మిజోరాంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా వడుతున్న వానలకు ఐజ్వాల్ శివార్లలో ఓ రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు. మరికొంతమంది శిథిలాల క్రింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. ఐజ్వాల్ పట్టణం దక్షిణ శివార్లలోని మెల్తుమ్, హ్లిమెన్ మధ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో పలువురు తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు. వర్షం కురుస్తుండడంతో సహాయక చర్యలు నెమ్మదిగా కొనసాగుతున్నాయి.

ఈ ఘటనలో ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో రెమాల్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాను హెచ్చరికల దృష్ట్యా.. రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలకు రెడ్ అలర్ట్, ఉత్తర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హంథర్ వద్ద జాతీయ రహదారి 6పై కొండచరియలు విరిగిపడటంతో ఐజ్వాల్ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణమార్గాని అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఇక, నదుల నీటి మట్టాలు కూడా పెరుగుతున్నాయని.. నదీతీర ప్రాంతాల్లో నివసించే చాలా మంది ప్రజలను ఖాళీ చేయించినట్లు మిజోరాం డిజిపి వెల్లడించారు.

## ఐసీఐసీఐ, ఎస్ బ్యాంక్‌కు ఝలక్ ఇచ్చిన ఆర్బీఐ.. భారీ జరిమానా

న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ బ్యాంకులైన ఎస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపించింది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను పాటించడంలో విఫలమైన కారణంగా రెండు బ్యాంకులపై చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ కు రూ.కోటి, ఎస్ బ్యాంక్ కు రూ.91 లక్షల భారీ జరిమానా విధించింది. మార్చి 31, 2022 నుంచి బ్యాంకు ఆర్థిక పరిస్థితులపై ఆర్‌బీఐ తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్‌బీఐ మార్గదర్శకాలను పాటించడంలో ఐసీఐసీఐ బ్యాంక్ విఫలమైనట్లు తేలింది. ప్రాజెక్టు రిపోర్టులు, ఆర్థిక పరిస్థితులను పరిశీలించకుండానే పలు సంస్థలకు టర్మ్‌లోన్‌లు ఇచ్చినట్లు గుర్తించింది. ఈ మేరకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949లోని పలు నిబంధనల ప్రకారం ఐసీఐసీఐ బ్యాంకుపై చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు రూ.కోటి జరిమానా విధించింది. అదేవిధంగా.. కస్టమర్ సర్వీస్, అంతర్గత, కార్యాలయ ఖాతాలకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన కారణంగా ఎస్‌బ్యాంక్‌కు రూ.91 లక్షలు ఫైన్ వేసింది.

# ఏపీలో 144 సెక్షన్....

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం



అమరావతి: ఎన్నికల కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ పెరిగిపోతోంది. అందరి సందేహాలు, పార్టీ అంచనాలు, గెలుపు లెక్కలు తేలే సమయం వచ్చేస్తోంది. ఎవరు గెలుస్తారు అనే ప్రశ్న ఓవైపు ప్రజలను, నేతలను గ్రిల్ చేస్తుంటే కౌంటింగ్ సజావుగా ఎలా జరపాలనే సందేహం అధికారులను వేధిస్తోంది. కాగా, రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి గందరగోలం, గొడవలు, ఎర్పడకుండా.. విధ్వంసాలు జరగకుండా రాష్ట్రంలో ఎన్నికల సంఘం పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి కేంద్ర బలగాలను భారీగా మోహరిస్తున్నారు. కేంద్ర బలగాలు ఉన్న ప్రాంతంతోపాటు మిగతా ప్రాంతాలపై కూడా ఎన్నికల సంఘం నజర్ పెట్టింది. అందుకే లెక్కింపు రోజున ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 144 సెక్షన్ వధిస్తున్నట్టు ప్రకటించింది. ఆ రోజు ప్రజల రోజు వారి పనులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో జూన్ ఆరో తేదీ వరకు ర్యాలీలు, ఊరేగింపులపై నిషేధం ఉంది. అదే టైంలో బాణాసంచాపై కూడా ఆంక్షలు పెట్టారు. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కోసం 20కంపెనీల బలగాలను బందోబస్తు కోసం ఆంధ్రప్రదేశ్‌లోకి దింపుతోంది ఎన్నికల సంఘం. ఇప్పటికే ఘర్షణలతో హీటెక్కిన పల్నాడు, చంద్రగిరి, తాడిపత్రితో పాటు ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ఈ బలగాలను మోహరించబోతున్నారు. ఆయా ప్రాంతాల్లో అణువణువూ గాలించి అనుమానితలను అదుపులోకి తీసుకోనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇక ప్రస్తుతం పోలీసు శాఖ, ఇతర అధికారులు, సిట్ బృందాల ఆధ్వర్యం చేపట్టిన చర్యలు కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. పోలింగ్ తర్వాత కొన్ని ప్రాంతాల్లో అల్లర్లు జరిగాయని కేంద్ర బలగాల రంగ ప్రవేశంతో పరిస్థితి అదుపులోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ప్రశాంతంగా తిరుగుతున్నారని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యి... ఎన్నికల కోడ్ తొలగిపోయే వరకు ఇదే పరిస్థిత కొనసాగించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు మీనా వెల్లడించారు.

# మరో మహమ్మారిని ఎదుర్కోక తప్పదు..!

## హెచ్చరించిన బ్రిటన్ ప్రభుత్వ మాజీ సలహాదారు



కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తూనే ఉన్నది. కొత్త కొత్త రూపాలను మార్చుకుంటూ పంజా విసురుతున్నది. మొన్నటి వరకు శాంతించిన వైరస్ మళ్లీ జడలువిప్పుతున్నది. ఇటీవల సింగపూర్ సహా పలు దేశాల్లో కేసులు పెరగడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలోనే బ్రిటన్ ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సర్ పాట్రిక్ వాలెన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా తరహా మరో సంక్షోభాన్ని మానవాళి ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కరోనావైరస్ మహమ్మారి భయంకరమైన అనుభవాల నుంచి ప్రపంచం బయటపడిందని.. అదే తరహా సంక్షోభం ఎదుర్కోవడం 'ఖచ్చితంగా అనివార్యం' అన్నారు. ఈ దిశలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. సంక్షోభం ఎదురైన సమయంలో తక్షణమే స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన స్థాయిలో వైద్య పరీక్షల నిర్వహణ సామర్థ్యం, టీకాలు, చికిత్సలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని.. దాంతో లాక్‌డౌన్, సోషల్ డిస్టెన్స్ తదితర వంటి కఠిన చర్యలు అవసరం ఉండబోదన్నారు. 2021లో తాను చేసిన సూచలన్నీ 2023 నాటికి అనేక దేశాలు మరచిపోయాయన్నారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. సైనిక అవసరాల విషయంలో ఎలా అప్రమత్తమై ఉంటామో.. సంక్షోభం కట్టడి చర్యలకు సైతం అంతే ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనన్నారు. యుద్ధంతో నిమిత్తం లేకుండా ఆర్మీ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగానే సంక్షోభ నివారణ వ్యవస్థలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంక్షోభ సమయంలో వివిధ దేశాలు కలిసికట్టు చర్యలు తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చొరవ తీసుకోవాలని పాట్రిక్ వాలెన్స్ పిలుపునిచ్చారు.

# వెయ్యి రూపాయల బిర్యానీ తిన్నందుకు..
# లక్ష రూపాయల ఆస్పత్రి బిల్లు కట్టాల్సి వచ్చింది!



**షాద్‌నగర్:** పెళ్లి రోజు కదా అని హోటల్‌కు వెళ్లి బిర్యాని తినడమే ఆ కుటుంబం చేసిన పాపమైంది. సరదాగా మండి బిర్యాని తింటే.. హోటల్‌లో సరైన నాణ్యత ప్రమాణాలు వాడకపోవడం వల్ల కాస్త ఫుడ్ పాయిజనింగ్‌కు దారి తీసింది. ఒకరి తర్వాత ఒకరు వాంతులు, విరోచనాలు చేసుకుని ఆస్పత్రిలో చేరేలా చేసింది. వాళ్లు తిన్నది వెయ్యి రూపాయల బిర్యానీ అయితే.. ఆస్పత్రిలో లక్ష రూపాయలు కట్టే పరిస్థితి తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాద్‌నగర్ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో కావలి నరేందర్ నివసిస్తున్నాడు. ఈ నెల 22న తన పెళ్లి రోజు కావడంతో కుటుంబసభ్యులతో కలిసి షాద్‌నగర్‌లోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. అక్కడ అందరూ కలిసి మండి బిర్యాని తిన్నారు. కాసేపు అక్కడే సరదాగా గడిపి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. అయితే ఇంటికి వెళ్లాక ఒకరి తర్వాత అస్వస్థతకు గురయ్యారు. అందరికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో నరేందర్‌తో పాటు అతని భార్య మంగమ్మ, కుటుంబసభ్యులు దీక్షిత, తన్విక, అనిరుధ్, అభిలాష్, జ్యోత్స్న, సాయి శ్రీకర్ సహా మొత్తం ఎనిమిది మందిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరూ అక్కడే చికిత్స పొందుతున్నారు. వీరిలో రేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వారికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు కలుషిత ఆహారం తినడం వల్లే అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. దీనిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెయ్యి రూపాయలు ఖర్చు చేసి బిర్యాని తింటే.. ఆస్పత్రిలో లక్ష రూపాయల బిల్లు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాకతీయ తోరణం రాచరిక పోకడనట..!
## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారింది అని కేటీఆర్ విమర్శించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ తయారు చేసిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా-జమునా తెహజీబ్‌కి ప్రతీకలైన కాకతీయ తోరణం, చార్మినార్ ఉంటే అది రాచరిక పోకడనట అని కేటీఆర్ మండిపడ్డారు. కానీ రాష్ట్ర గీతంలో మాత్రం అదే చార్మినార్ గురించి "గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్" అని పాడుకోవాలి. "కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప" అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి. అసలు ముఖ్యమంత్రికి గాని, ఆయన మంత్రిమండలిలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా..? అని కేటీఆర్ నిలదీశారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, **EDITOR: KUKKLA RAJU**. **RNI No. TELTEL/2022/82307** Cell : 9032191112 **Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net**